# సౌకర్యాల లేమితో సర్కారు బడి అవస్థలు!




ఆదివారం 27 సెప్టెంబర్ 2026 పేజీలు : 8

వర్షం వస్తే బురదమయం.. విద్యార్థులకు తప్పని ఇబ్బందులు!

పిచ్చిమొక్కలతో పాఠశాల ప్రాంగణం.. విషకీటకాల భయం!



**ఆసిఫాబాద్, సెప్టెంబరు 26 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలు కనీస మౌలిక వసతుల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. వర్షాలు కురిసిన సమయంలో పాఠశాల ప్రాంగణం మొత్తం బురదమయంగా మారడంతో విద్యార్థులు తరగతి గదులకు వెళ్లేందుకు అవస్థలు పడుతున్నారు. ఆవరణలో మట్టి పేరుకుపోవడంతో వర్షపు నీరు నిలిచిపోతూ ఆటస్థలం వినియోగానికి కూడా

# గ్రామ పంచాయతీ, వీఓ అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలు వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 26, (ప్రజా జ్యోతి)** జిల్లాలో వివిధ దశల్లో నిలిచిపోయిన గ్రామ పంచాయతీ, వీఓ అంగన్‌వాడీ భవ నాల నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు. శనివారం సాయం త్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులు, సర్పంచులు, కాంట్రాక్టర్లతో నిర్వహించిన సమీక్షా సమావే శంలో కలెక్టర్ మాట్లాడారు. మధ్యలో నిలిచిపోయిన గ్రామ పంచాయతీ భవనాల పనులను వెంటనే పునః ప్రారంభించి పూర్తి చేయాలని సూచించారు.

# భూ దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి




## పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

## జిల్లా కలెక్టర్ కె.హరిత

**ఆసిఫాబాద్, సెప్టెంబరు 26 ప్రజా జ్యోతి** భూభారతి, రెవెన్యూ సదస్సులు, సాదాబైనామా భూముల క్రమబద్ధీకరణకు సంబంధించిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రెవెన్యూ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. గతేడాది రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన పెండింగ్ దరఖాస్తులతో పాటు భూభారతి దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. సాదాబైనామా దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారించి నిబంధనల ప్రకారం పరిష్కరించాల న్నారు.

# అణచివేతకు గురైన ప్రజల ఆత్మగౌరవమే ఐలమ్మ.



## గోదావరి బ్రిడ్జ్ వద్ద నిమజ్జన ఏర్పాట్లను పర్యవేక్షించిన రామగుండం సీపీ



**మంచిర్యాల, 26,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా గోదావరిఖని గోదావరి నది వంతెన వద్ద చేపట్టిన నిమజ్జన ఏర్పాట్లను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా నిమజ్జనం ప్రారంభం శుక్రవారం నుంచి శనివారం వరకు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నిమజ్జన ప్రాంతాన్ని సందర్శించిన సీపీ, నిమజ్జన ప్రక్రియ, బందోబస్తు ఏర్పాట్లు, భద్రతా చర్యలను పరిశీలించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. భద్రతా చర్యలను మరింత పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. నిమజ్జన ప్రక్రియ పూర్తయ్యే వరకు విధుల్లో ఉన్న ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేస్తూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సీపీ సూచించారు. ప్రజలు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను ఆదేశించారు.

## తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మకు ఘన నివాళి

**మంచిర్యాలలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో 131వ జయంతి వేడుకలు**



**మంచిర్యాల, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):** తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పలువురు బీసీ సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి నాయకులు, కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పిన వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. మహిళా లోకానికి ఆమె పోరాట స్ఫూర్తి ఆదర్శంగా నిలిచిందన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలో చాకలి ఐలమ్మ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, ఆమె జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో సామాజిక తెలంగాణ సాధన కోసం మరో ఉద్యమాన్ని నిర్మించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంఘాల నాయకుడు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేటర్ గాజుల ముఖేష్ గౌడ్, రజక సంఘం జిల్లా నాయకుడు లక్ష్మణ్, బీసీ సంఘాల నాయకుడు ఎన్. శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక, సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు, బీసీ సంఘాల నాయకుడు గజెల్లి వెంకటయ్య, బీసీ సంఘాల నాయకులు మనోహర్, బొలిశెట్టి లింగయ్య, రాజయ్య, జైపాల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలి

### శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్



**మంచిర్యాల, 26,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** వీరనారి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అన్నారు .మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా జీఎం కార్యాలయంలో వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం జరిగిన కార్యక్రమానికి శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అధికారులు, ఉద్యోగులు చిత్రపటం వద్ద నివాళులర్పించారు. ఈ సందర్భంగా జీఎం మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ.. సమాజంలోని అసమానతలు, రజాకారులు భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు. 1895 సెప్టెంబర్ 26న వరంగల్ జిల్లా క్రిష్టాపురం గ్రామంలో వెనుకబడిన తరగతికి చెందిన కుటుంబంలో జన్మించిన ఆమె, పురుషాధిక్యత అధికంగా ఉన్న రోజుల్లోనే పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడారన్నారు. అన్యాయాన్ని ప్రశ్నించాలనే స్ఫూర్తిని చాకలి ఐలమ్మ నుంచి ప్రతి ఒక్కరూ తీసుకోవాలని అన్నారు. చాకలి ఐలమ్మ వంటి వీర మహిళల స్ఫూర్తితోనే నేడు మహిళలు విద్య, ఉద్యోగం, రాజకీయాలు, పరిపాలన, పారిశ్రామిక రంగం తదితర అన్ని రంగాల్లో ముందుకు సాగుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం బ్రాంచి సెక్రటరీ బాజీ సైదా, సీఎంఓఏఐ ప్రతినిధి పద్మ, ఏజీఎం (ఫైనాన్స్) శ్రీధర్, డీజీఎం (పర్సనల్) అనిల్ కుమార్, డీజీఎం (ఐఈడీ) రాజన్న, సర్వే ఆఫీసర్ నర్సింగ్ రావు, పర్చేజ్ ఆఫీసర్ చంద్రశేఖర్, లా ఆఫీసర్ మల్లేష్, సీనియర్ ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్, డీవైపీఎం క్రాంతి, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఏ ఓ, ఏ ఈ ఓ ఎప్పుడు వస్తారో.... ఎప్పుడు వెళ్తారో తెలియదు!




**--రైతులకు ఎదురు చూపులే దిక్కు**

**--ఫీల్డ్ వర్క్ పేరుతో దుమ్మా?**

**--మంచిర్యాల నుంచి రాకపోకలు**

**లక్షెట్టిపేట సెప్టెంబర్ 26(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని కొందరు ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం వలన ప్రజలు అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు ఎప్పుడు వస్తారో, ఎప్పుడు వెళ్తారో, ఎప్పుడు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారో ఎవరికీ అంతు చిక్కడం లేదు. ప్రజలు చెల్లించే పన్నులతో నెల జీతం తీసుకుంటూ సమయపాలన లేని ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తున్నారనే తీవ్రమైన ఆరోపణలున్నాయి. పట్టణంలోని మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో వ్యవసాయాధికారి రామగిరి శ్రీకాంత్ ప్రజలకు అందుబాటులో ఉండటం లేదనే ఆరోపణలున్నాయి. మండల కేంద్రంలోని వ్యవసాయ అధికారి కార్యాలయంకు తాళం వేసి ఉండటతో, పలు గ్రామాల నుంచి పలు రకాల వ్యవసాయ పనులమీద లక్షెట్టిపేటకు వచ్చే అన్నదాతలకు నిరాశే ఎదురవుతుంది. రైతన్నలు గంటల తరబడి వేచి ఉండి, ఆకలి దప్పులకు ఓర్చుకొని చివరకు తమ గ్రామాలకు తిరిగి వెళ్లిపోతున్నారు. దీనితో తమ పనులు ఎప్పుడు జరుగుతాయోనని రైతన్నలు దిగులు చెందుతున్నారు. ఒకవైపు గ్రామంలో వ్యవసాయ పనిని వాయిదా వేసుకుని, మరోవైపు ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ మండల వ్యవసాయాధికారి కార్యాలయానికి వస్తే విధుల్లో ఉండాల్సిన ఏ ఓ, ఏ ఈ ఓ లు లేకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామాల్లో ఫీల్డ్ వర్క్ పేరుతో వెళ్తున్నట్లు అధికారులు చెపుతున్నప్పటికీ మధ్యాహ్నం మూడు గంటలకే కార్యాలయానికి తాళం వేసి మంచిర్యాలకు వెళ్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా కార్యాలయానికి వచ్చే రైతులు మండల వ్యవసాయాధికారి శ్రీకాంత్ ను సంప్రదించడానికి ఫోన్ నెంబర్ కూడా కార్యాలయం గోడ మీద రాయకపోవడంతో ఈ వ్యవసాయాధికారుల ఉద్దేశ్య పూర్వకమైన నిర్లక్ష్యాన్ని అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైన వ్యవసాయాధికారులు అందుబాటులో ఉండాలని, లేకపోతే జిల్లా వ్యవసాయ అధికారితో పాటు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని రైతులంటున్నారు.

**అధికారులు అందుబాటులో ఉండడం లేదు.**

**---పెట్టెం సాగర్, పాత కొమ్ముగూడెం.**

గ్రామాల నుంచి వ్యవసాయ, ఇతర పనుల కోసం కార్యాలయానికి వస్తే ఎప్పుడు తాళం వేసే ఉంటుంది. వ్యవసాయాధికారులు అందుబాటులో ఉండకపోవడం వలన రైతులు, ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పుడు అధికారులు ఉంటారో, ఎప్పుడు ఉండరో తెలియక, ఫోన్ చేద్దామంటే గోడమీద నెంబర్ లేకపోవడంతో తిరిగి వెళ్లిపోతున్నాము.

# ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి చర్యలు

**నిబంధనల ప్రకారం అర్హులకు అవకాశాలు కల్పించాలి**
**జీఎం ఐఆర్ అండ్ పీఎం కిరణ్ కుమార్**



**మంచిర్యాల, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):** ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకుని నిబంధనల ప్రకారం అర్హులకు అవకాశాలు కల్పించాలని జీఎం ఐఆర్ అండ్ పీఎం కిరణ్ కుమార్ తెలిపారు . సింగరేణి కాలరీస్ కంపెనీ పరిధిలో ఖాళీగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీపై శనివారం సమీక్షను నిర్వహించారు. జీఎం ఐఆర్ అండ్ పీఎం కిరణ్ కుమార్ అధ్యక్షతన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జరిగిన సమావేశంలో అన్ని ఏరియాల పర్సనల్ విభాగాధిపతులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏరియాల వారీగా ఖాళీగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టుల వివరాలను జీఎం అడిగి తెలుసుకున్నారు. శ్రీరాంపూర్ ఏరియా తరపున డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్, సీనియర్ పీఓ మురళి, సీనియర్ అసిస్టెంట్ ప్రశాంత్ రెడ్డి పాల్గొని ఏరియాలోని బ్యాక్‌లాగ్ పోస్టుల వివరాలను అందజేశారు. నిబంధనలకు లోబడి ఏరియాల పరిధిలో ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టులను రిజర్వేషన్ నిబంధనల ప్రకారం అర్హులైన వారికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని జీఎం కిరణ్ కుమార్ సూచించారు. ఆయన సూచనల మేరకు శ్రీరాంపూర్ ఏరియాలో గనుల వారీగా ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి అర్హులకు యాక్టింగ్ వెసులుబాటు కల్పించాలని డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్ సూచించారు.

# యూపీఎస్‌లో ఉపాధ్యాయుల కొరత

**ఏడుగురికి.. నలుగురే విధుల్లో**
**వెంటనే నియమించాలని డీఈఓకు వినతి**



**ఆసిఫాబాద్, సెప్టెంబరు 26 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ మండలంలోని అంకుశాపూర్--తేలిగూడ యూపీఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతను వెంటనే పరిష్కరించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు రేగుంట కేశవరం మాదిగ కోరారు. ఈ మేరకు శనివారం అంకుశాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ టేకం గంగారంతో కలిసి జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాలలో మొత్తం ఏడుగురు ఉపాధ్యాయులు అవసరం ఉండగా ప్రస్తుతం నలుగురు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. దీంతో విద్యార్థులకు సక్రమంగా విద్యాబోధన అందడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి, పూర్తిస్థాయిలో బోధన జరిగేలా చర్యలు తీసుకోవాలని డీఈఓను కోరారు. ఉపాధ్యాయులను నియమించడంలో నిర్లక్ష్యం చేస్తే విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సీడం తిరుపతి, ఎమ్మార్పీఎస్ నాయకులు రేగుంట మహేష్ మాదిగ, కాంపెల్లి రాజలింగు మాదిగ, చెన్నూరి నాగేష్ మాదిగ, బండి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర వేళ రక్తకణాల దానం.. మానవత్వానికి అండగా న్యాయవాది నటేశ్వర్

**30 సార్లు రక్తకణాలు.. 50 సార్లు రక్తదానం**




**మంచిర్యాల, 26,సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** అత్యవసర పరిస్థితుల్లో రక్తకణాలు దానం చేసి న్యాయవాది నటేశ్వర్ మానవత్వాన్ని చాటుకున్నారు. తాండూర్ మండలం చంద్రవెల్లి గ్రామానికి చెందిన 80 ఏళ్ల మొండయ్య మంచిర్యాల పట్టణంలోని సురేశ్ న్యూరో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. ఆయనకు అత్యవసరంగా రక్తకణాలు అవసరమని తెలుసుకున్న మంచిర్యాల నివాసి న్యాయవాది నటేశ్వర్ వెంటనే స్పందించి జననీ బ్లడ్ బ్యాంక్‌కు చేరుకుని రక్తకణాలు దానం చేశారు. నటేశ్వర్ రక్తదాన సేవలో ముందుంటూ ఇప్పటివరకు సుమారు 30 సార్లు రక్తకణాలు, 50 సార్లు రక్తదానం చేశారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం, రక్తకణాలు అవసరమైన వారికి తన వంతు సహాయం అందిస్తూ ఆయన చేస్తున్న సేవలు పలువురికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయి. ఈ సందర్భంగా రహీమ్ బ్లడ్ ఆర్గనైజర్ మాట్లాడుతూ అత్యవసర సమయంలో రక్తకణాలు దానం చేసి మొండయ్యకు అండగా నిలిచిన నటేశ్వర్‌ను అభినందించారు. రక్తదానం ద్వారా ఒకరి ప్రాణాన్ని కాపాడే అవకాశం ఉంటుందని, యువతతో పాటు ప్రతి ఆరోగ్యవంతమైన వ్యక్తి రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జననీ బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు కూడా నటేశ్వర్ సేవలను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. అవసరమైన సమయంలో రక్తకణాలు దానం చేయడం ద్వారా ఎంతోమందికి సహాయం అందించవచ్చని పేర్కొన్నారు. "రక్తదానం--ప్రాణదానం.. రక్తకణాల దానం--మరో జీవితానికి భరోసా" అనే సందేశంతో ప్రతి ఒక్కరూ మానవతా సేవలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందాం ఎఫ్ ఆర్ ఓ



**జన్నారం,సెప్టెంబర్26(ప్రజాజ్యోతి)**గ్రామాల్లో విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందామని జన్నారం రేంజ్ అధికారి ఖాదర్ వలీ అన్నారు. శనివారం రోజున జన్నారం మండలం కలమడుగు వివేకానంద పాఠశాలలను పరిశీలించి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ కాలుష్యం కాకుండా ప్రతి ఒక్కరు బాధ్యతగా తమ ఇళ్లలో మొక్కలు నాటుకొని కాపాడుకోవాలని సూచించారు. అడవుల రక్షణ కోసం ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. అదేవిధంగా సెన్సిటివ్ జోన్ పరిధిలో ఇసుక అక్రమ రవాణా చేసిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారి శేషారాం, బీట్ అధికారులు రాజేశ్వర్, రవి పాఠశాల కరస్పాండెంట్ సతీష్ గౌడ్, ఇన్చార్జి తిరుపతి తదితరులు ఉన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

**ఆమె త్యాగాలు, ఆశయాలు భవిష్యత్ తరాలకు ఆదర్శం**
**జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య**



**మంచిర్యాల, 26,సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):**భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం వీరనారి చాకలి ఐలమ్మ చేసిన పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు.శనివారం చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నీరటి రాజేశ్వరి, కుల సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి, చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య మాట్లాడుతూ, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ వీరోచితంగా పోరాడారని తెలిపారు. ఆత్మగౌరవం కోసం నాటి దొరల రాచరిక పాలనను వ్యతిరేకిస్తూ ఆమె సాగించిన పోరాటం స్ఫూర్తిదాయకమని అన్నారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి, ధైర్యసాహసాలను గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆమె జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషకరమని తెలిపారు. మహనీయుల జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం ద్వారా వారి త్యాగాలు, ఆశయాలు, పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించవచ్చని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, కుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అణచివేతకు గురైన ప్రజల ఆత్మగౌరవమే ఐలమ్మ..



--మున్సిపల్ చైర్ పర్సన్ దొంత అంజలి.



**లక్షెట్టిపేట, సెప్టెంబర్ 26(ప్రజాజ్యోతి):** తెలంగాణ రైతాంగ పోరాటంలో అణచివేతకు గురైన ప్రజలకు ఆత్మగౌరవంగా చాకలి ఐలమ్మ నిలిచిందని మున్సిపల్ చైర్ పర్సన్ దొంత అంజలి నర్సయ్య అన్నారు. పట్టణంలోని పాత బస్ స్టాండ్ లో శనివారం చాకలి ఐలమ్మ 131 వ జయంతిని పురస్కరించుకొని ఆమె విగ్రహానికి పూల మాల వేసి వందనం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ఐలమ్మ తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా పోరాటం చేసిందన్నారు. భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి. తెలంగాణ తెగువును ప్రపంచానికి చాటి చెప్పిన యోధురాలు. మహిళా లోకానికి స్ఫూర్తిని ఇచ్చిన వీర వనిత చాకలి ఐలమ్మని కొనియాడారు. చాకలి ఐలమ్మ జీవిత చరిత్రను పాఠ్యాంశాలల్లో చేర్చాలన్నారు.ఐలమ్మ పోరాట, త్యాగాలను తెలంగాణ ప్రజలు ఎన్నటికీ మరిచిపోరన్నారు. అణిచివేతకు గురైన వర్గాల ఆత్మగౌరవం కోసం నిరంతరంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మని కొనియాడారు. సమాజంలోని ప్రతి ఒక్కరికి ఐలమ్మ పోరాట మార్గం ఆదర్శనీయమని వివరించారు. అంతకుముందు రజక సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు ఐలమ్మ త్యాగాలను గుర్తు చేశారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితో సామాజిక సాధన కోసం మరో పోరాటం చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ మోత్కూరి రాజేశ్వరి వెంకట్ స్వామి, పీఏసీఎస్ చైర్ పర్సన్ నాగభూషణం కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు షాహిద్ అలీ, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఆరీఫ్, కౌన్సిలర్లు సుజాత, పద్మ, చంద్ర మౌళి,నాయకులు మడిపెల్లి స్వామి, సురేష్, తిరుపతి తదితరులున్నారు.

# సౌకర్యాల లేమితో సర్కారు బడి అవస్థలు!

**వర్షం వస్తే బురదమయం.. విద్యార్థులకు తప్పని ఇబ్బందులు!**

**పిచ్చిమొక్కలతో పాఠశాల ప్రాంగణం.. విషకీటకాల భయం!**



**ఆసిఫాబాద్, సెప్టెంబరు 26 ప్రజా జ్యోతి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలు కనీస మౌలిక వసతుల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. వర్షాలు కురిసిన సమయంలో పాఠశాల ప్రాంగణం మొత్తం బురదమయంగా మారడంతో విద్యార్థులు తరగతి గదులకు వెళ్లేందుకు అవస్థలు పడుతున్నారు. ఆవరణలో మట్టి పేరుకుపోవడంతో వర్షపు నీరు నిలిచిపోతూ ఆటస్థలం వినియోగానికి కూడా వీలుకాకుండా పోతోంది.మరోవైపు పాఠశాల ప్రాంగణంలోని ఓ వైపున పిచ్చి మొక్కలు, పొదలు దట్టంగా పెరిగిపోయాయి. దీంతో విషపురుగులు, కీటకాలు సంచరించే ప్రమాదం ఉందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పిచ్చిమొక్కలు తొలగించడంతో పాటు ప్రాంగణంలో మట్టి తొలగించి వర్షపు నీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# చాకలి ఐలమ్మ పోరాటాలు ఆదర్శనీయం

**ఐలమ్మ స్ఫూర్తితో బడుగు వర్గాల సంక్షేమానికి కృషి**



**ఆసిఫాబాద్, సెప్టెంబరు 26 ప్రజా జ్యోతి** తెలంగాణ నేలపై పుట్టిన వీరనారి చాకలి ఐలమ్మ పోరాటాలు నేటి తరానికి ఆదర్శమని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమానికి అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం.డేవిడ్, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణుతో కలిసి కలెక్టర్ హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సామాన్య కుటుంబంలో జన్మించిన ఐలమ్మ భూస్వాములు, రజాకార్లకు వ్యతిరేకంగా బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడారని తెలిపారు. ఆమె ఒక కులానికి పరిమితం కాకుండా అన్ని వర్గాల హక్కుల కోసం పోరాటం చేశారని పేర్కొన్నారు. ఐలమ్మ స్ఫూర్తితో బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పిల్లలను ఉన్నతంగా చదివించాలని సూచించారు. జిల్లా కేంద్రంలో కమ్యూనిటీ హాలు, చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి నదీమ్, రజక సంఘం ప్రతినిధులు కడ్తల మల్లయ్య, రాజేశ్వర్, చంద్రగిరి విలాస్, కడత సాయి, బీసీ సంఘాల ప్రతినిధులు రూప్‌నార్ రమేష్, మారుతి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆపన్నహస్తం..

## రూ.16 వేల సీఎం రిలీఫ్

**ఆసిఫాబాద్, సెప్టెంబరు 26 ప్రజా జ్యోతి** అనారోగ్యంతో బాధపడుతున్న ఆసిఫాబాద్ మండలం చోర్‌పెల్లి గ్రామానికి చెందిన మిట్టా వెంకటేశం (తండ్రి సత్తయ్య)కు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.16 వేల ఆర్థిక సాయం మంజూరైంది. సీఎం సహాయనిధి కోసం వెంకటేశం దరఖాస్తు చేసుకోగా, ప్రభుత్వం దానిని పరిశీలించి ఆర్థిక సాయం మంజూరు చేసింది. మంజూరైన రూ.16 వేల చెక్కును గ్రామ ఉపసర్పంచ్ చిట్ల నారాయణ ఆధ్వర్యంలో బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా బాధితుడు, కుటుంబసభ్యులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. చెక్కు అందజేత కార్యక్రమంలో గ్రామస్తులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సేవలకు 'రైతు ఐడీ' కీలకం

-- ఏఈఓ సాయి ప్రణీత్




**నేరడిగొండ సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):**మండలంలోని బోరిగావ్ గ్రామంలో శనివారం రైతు రిజిస్ట్రేషన్ల నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి ( ఏ ఈ ఓ) సాయిప్రణీత్ మాట్లాడుతూ, రైతుల వివరాలను అధికారికంగా రికార్డుల్లో నమోదు చేయడం ద్వారా ప్రభుత్వ పథకాలు, వ్యవసాయ శాఖ సేవలు సులభంగా అందుతాయని తెలిపారు.భవిష్యత్‌లో పథకాల లబ్ధి పొందేందుకు 'రైతు ఐడి ' అత్యంత ప్రాధాన్యమైనదని పేర్కొన్నారు. రైతులు ఆధార్‌కార్డు, లింక్ అయిన ఫోన్ నంబర్, పట్టాదారు పాస్‌బుక్ వివరాలతో హాజరై నమోదు చేసుకున్నట్లు వివరించారు. అర్హులైన రైతులందరూ వెంటనే రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాథోడ్ వినీష్, వ్యవసాయ సిబ్బంది, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే రేఖ నాయక్ పరామర్శ



**ఖానాపూర్ సెప్టెంబర్ 26, ( ప్రజా జ్యోతి )** ఖానాపూర్ మండలం పాత ఎల్లాపూర్ గ్రామానికి చెందిన నిర్మల్ జిల్లా మేదరి సంఘం అధ్యక్షుడు సిరివెరి లక్ష్మీ నర్సయ్య తల్లి భూదేవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది విషయం తెలుసుకున్న ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే రేఖా నాయక్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో ఇలాంటి సహాయ సహకారాల పైన అండగా ఉంటామని రేఖ అన్నారు

# భూ దరఖాస్తులు త్వరగా పరిష్కరించాలి




## పెండింగ్ దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### జిల్లా కలెక్టర్ కె.హరిత

**ఆసిఫాబాద్, సెప్టెంబరు 26 ప్రజా జ్యోతి** భూభారతి, రెవెన్యూ సదస్సులు, సాదాబైనామా భూముల క్రమబద్ధీకరణకు సంబంధించిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అధికారులను ఆదేశించారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో రెవెన్యూ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. గతేడాది రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన పెండింగ్



దరఖాస్తులతో పాటు భూభారతి దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. సాదాబైనామా దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారించి నిబంధనల ప్రకారం పరిష్కరించాలన్నారు. కొన్ని మండలాల్లో పెద్ద సంఖ్యలో దరఖాస్తులు పెండింగ్‌లో ఉండటంపై కారణాలను తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. రీ-సర్వే ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, గ్రామసభలు నిర్వహించి గ్రామ సరిహద్దులను గుర్తించి ఎంజాయ్‌మెంట్ సర్వే నిర్వహించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్, సబ్‌కలెక్టర్ హర్ష చౌదరి, ఆర్డీవో లోకేశ్వర్‌రావు, ఏడీ వినయ్, తహసీల్దార్లు, మండల సర్వేయర్లు పాల్గొన్నారు.

# చింతామణి గణపతి ఆలయంలో ప్రత్యేక పూజలు







**బాసర సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)** బాసర ప్రసిద్ధ పుణ్యక్షేత్రం గణేష్ నగర్ లోని పురాతన దేవాలయం శ్రీ చింతామణి గణపతి ఆలయంలో ఉదయం 6 గంటలకే భక్తులు స్వామివారికి శాస్త్రోక్తంగా అభిషేకం అర్చన విశేష పూజలు చేసి దర్శించుకున్నారు. శనివారం గురు పౌర్ణమి సందర్భంగా ప్రతి నెలా భక్తులు పెద్ద సంఖ్యలో పూజలో పాల్గొని అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారు. భక్తుల చింతలను తొలగించి, మనసుకు శాంతిని ప్రసాదించే గణపతి రూపంగా చింతామణి గణపతిని భావిస్తారని ఇక్కడికి వచ్చే భక్తుల ప్రగాఢ నమ్మకం.స్వామివారి దర్శనం చేసుకున్న భక్తులకు స్థానిక బిద్దూర్ కల్పన రమేష్ దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాద వితరణ చేశారు.

# ఆర్థిక అక్షరాస్యతపై సీఆర్‌పీలకు శిక్షణ



**నేరడిగొండ సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)**:భవిత మండల సమాఖ్య ఆధ్వర్యంలో సీఆర్‌పీలు, గ్రామ సంఘాల ప్రతినిధులకు ఆర్థిక అక్షరాస్యతపై శిక్షణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా క్లస్టర్ లెవల్ ఫెడరేషన్ సంఘాల నిర్వహణ, వాటి సుస్థిరత, చిరు వ్యాపారాలను సమర్థవంతంగా నిర్వహించుకోవాల్సిన విధానాలపై ప్రతినిధులకు అవగాహన కల్పించారు. సంఘాల ఆర్థిక



నిర్వహణలో పాటించాల్సిన అంశాలు, స్వయం ఉపాధి అవకాశాలు, చిరు వ్యాపారాల ద్వారా ఆదాయాన్ని పెంపొందించుకునే విధానాలను వివరించారు.ఈ శిక్షణ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు లలిత, ఏపీఎం వెంకట్ రెడ్డి, సీఆర్‌పీలు కృష్ణవేణి, కుసుమకుమారి, పద్మ, నాగలక్ష్మి, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వీరనారి చాకలి ఐలమ్మ వేడుకలు

### ఐలమ్మ పోరాట స్ఫూర్తిని స్మరించుకున్న నాయకులు




**నిర్మల్ జిల్లా ప్రతినిధి , సెప్టెంబర్ 26 , (ప్రజా జ్యోతి)** వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 57 ఉపకులాల రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంధం గంగాధర్ పాల్గొని ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం పోరాడిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఐలమ్మ పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఆమె ధైర్యసాహసాలు, పోరాట పటిమ నేటి తరానికి ఆదర్శమని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, కుల సంఘాల నాయకులు, మహిళలు పాల్గొని వీరనారి చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళులర్పించారు.

## సాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి యువతకు ఆదర్శం.

### 131వ జయంతి సందర్భంగా నిర్మల్ జిల్లా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘన నివాళులు.




**నిర్మల్ టౌన్, సెప్టెంబర్ 26 ( ప్రజాజ్యోతి )** తెలంగాణ సాయుధ పోరాట వీర వనిత, సామాజిక న్యాయం మరియు ఆత్మగౌరవం కోసం ధైర్యంగా పోరాడిన సాకలి ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా నిర్మల్ జిల్లా ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. సాకలి ఐలమ్మ అణగారిన వర్గాల హక్కులు, సామాజిక న్యాయం, ఆత్మగౌరవం కోసం ధైర్యంగా పోరాడిన గొప్ప వీరనారి అని కొనియాడారు. ఆమె పోరాట స్ఫూర్తి నేటి యువతకు, విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు.సామాజిక సమానత్వం కోసం ఐలమ్మ చేసిన పోరాటం, ఆమె సేవలు మరియు చారిత్రక పాత్రను భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు శనిగారపు రవి మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు రాజేశ్వర్ మాదిగ, సీనియర్ నాయకులు నామస్కర్ లక్ష్మణ్ మాదిగ, కొలగని రాజు మాదిగ, సిరిమల్లె బాబు మాదిగ, ఉపకుల 57 ఉపకులాల రాష్ట్ర ఉపాధ్యక్షులు గంధం గంగాధర్, ఎమ్మార్పీఎస్ నాయకులు శివ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోదీ పాలన ప్రతి బీజేపీ కార్యకర్తకు గర్వకారణం

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్








**మంచిర్యాల, 26,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** నరేంద్ర మోదీ పాలన ప్రతి బీజేపీ కార్యకర్తకు గర్వకారణం అని బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ కొనియాడారు .ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 76వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా బీజేపీ మంచిర్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో చెన్నూరు పట్టణంలోని మహేశ్వరి భవన్‌లో రెడ్‌క్రాస్ సౌజన్యంతో రక్తదాన శిబిరంను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , నరేంద్ర మోదీ పరిపాలన ప్రతి బీజేపీ కార్యకర్తకు గర్వకారణమని అన్నారు. మోదీ జన్మదినోత్సవం సందర్భంగా రక్తదానం చేయడం గొప్ప మానవతా సేవ అని, ఒకరు ఇచ్చే రక్తం మరొకరి ప్రాణాన్ని కాపాడగలదన్నారు. ఆరోగ్యవంతమైన యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. “రక్తదానం చేద్దాం.. ప్రాణాలను కాపాడుదాం.. మానవత్వాన్ని చాటుదాం” అని అన్నారు. మంచిర్యాల జిల్లాలోని తలసేమియా బాధితులకు రక్తదానం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. నరేంద్ర మోదీ ప్రధానిగా, ముఖ్యమంత్రిగా 25 సంవత్సరాల పాటు నిరాటంకంగా దేశానికి సేవలందించారని, ఆయన 76వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించడం బీజేపీ కార్యకర్తలకు గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దుర్గం అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వరరావు, కృష్ణమూర్తి, కార్యక్రమ ఇన్‌చార్జి పట్టి వెంకటకృష్ణ, జిల్లా కార్యదర్శి వైద్య శ్రీధర్, మంత్రి సురేఖ రామయ్య, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు శివకృష్ణ, కౌన్సిలర్ గర్రెపల్లి శాంత వెంకట నరసయ్య, సీనియర్ బీజేపీ నాయకులు రాపర్తి వెంకటేశ్వర్, జాడి తిరుపతి, పొన్నం లక్ష్మాగౌడ్, చెన్నూరు పట్టణ ప్రధాన కార్యదర్శి కాగిత వెంకటేష్, చెన్నూరు, కోటపల్లి, వేమనపల్లి మండలాల అధ్యక్షులు బుర్ర రాజశేఖర్, పెద్దింటి పున్నం చంద్, ఏట రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. వివిధ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరై రక్తదానం చేశారు.

# మంచిర్యాల జిల్లాలో పర్యాటక అభివృద్ధికి అపార అవకాశాలు








**పర్యాటక ప్రాంతాలను విస్తృతంగా ప్రచారం చేయాలి**

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, 26, సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** ప్రకృతి వనరులు, పర్యావరణ సమతుల్యతతో పాటు చారిత్రక, ఆధ్యాత్మిక, సాహస పర్యాటకానికి మంచిర్యాల జిల్లాలో అపార అవకాశాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా అటవీ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా రెవెన్యూ అధికారి మోతీరామ్, జిల్లా పర్యాటక నోడల్ అధికారి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాసరావుతో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంచిర్యాల టూరిజం శాఖ రూపొందించిన లోగోతో పాటు పర్యాటక మ్యాగజైన్‌ను ఆవిష్కరించారు.జిల్లాలోని పర్యాటక ప్రాంతాల సామర్థ్యంతో పోలిస్తే ప్రస్తుతం పర్యాటకుల రాక తక్కువగా ఉందని కలెక్టర్ తెలిపారు. పర్యాటక ప్రాంతాలను విస్తృతంగా ప్రచారం చేసి పర్యాటకుల సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని పర్యాటక ప్రాంతాల వివరాలను మ్యాగజైన్‌తో పాటు జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. ఎకో టూరిజంతో పాటు టెంపుల్ టూరిజం అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని, సాహస పర్యాటకానికి అనువైన ప్రాంతాల్లో రాక్ క్లైంబింగ్ వంటి కార్యక్రమాలను ప్రోత్సహించాలని అన్నారు. శివ్వారం వన్యప్రాణి సంరక్షణ కేంద్రం వంటి ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేసే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. తాడోబా వైపు వెళ్లే మార్గంలో మంచిర్యాల జిల్లాలో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు మంచి అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పర్యాటకం ద్వారా వచ్చే ఆదాయాన్ని పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి సముచితంగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. విద్యార్థులు, ప్రజలకు జిల్లాలోని పర్యాటక ప్రాంతాలపై అవగాహన కల్పించేందుకు పాఠశాల విద్యార్థులను వివిధ పర్యాటక ప్రదేశాలకు ఎక్స్‌కర్షన్‌లకు తీసుకెళ్లేలా చర్యలు చేపడతామని తెలిపారు. విద్యార్థులకు పర్యాటకంపై క్విజ్‌లు, పోటీలు నిర్వహించడం ద్వారా అవగాహన పెంపొందించవచ్చని అన్నారు. ప్రజలు, అధికారులు, సంబంధిత శాఖలు సమిష్టిగా కృషి చేస్తే జిల్లాలో పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేయవచ్చన్నారు.

**చారిత్రక, పారిశ్రామిక విశేషాలను పర్యాటకంలో భాగం చేయాలి**

**జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య**

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య మాట్లాడుతూ పర్యాటక అభివృద్ధిలో భాగంగా గూడెం సత్యనారాయణ స్వామి ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. గోదావరి పుష్కరాలు ప్రారంభమయ్యే నాటికి పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు . గాంధారి ఖిల్లా, సింగరేణి సంస్థ ద్వారా నల్లబంగారమైన బొగ్గు నిల్వల వెలికితీత వంటి జిల్లాలోని చారిత్రక, పారిశ్రామిక విశేషాలను పర్యాటక రంగం ద్వారా ప్రజలకు పరిచయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పర్యాటక ప్రాంతాలు ప్రజలకు ఆహ్లాదాన్ని అందించడంతో పాటు చారిత్రక, సాంస్కృతిక అంశాలను ప్రాచుర్యంలోకి తీసుకువస్తాయని తెలిపారు. జ్ఞాన భారతం కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పురాతన మాన్యుస్క్రిప్టులను గుర్తించే ప్రక్రియ కొనసాగుతోందని, వాటిని సంరక్షించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా జిల్లాలోని చారిత్రక వారసత్వాన్ని మరింత ప్రాచుర్యంలోకి తీసుకురావచ్చని తెలిపారు. వివిధ పర్యాటక ప్రాంతాలను అనుసంధానిస్తూ టూరిజం సర్క్యూట్‌లను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో పాఠశాల, ఇంటర్మీడియట్ స్థాయిలో పర్యాటకంపై నిర్వహించిన వ్యాసరచన, క్విజ్, పెయింటింగ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పీఎల్ఆర్ బోనస్ సమావేశం జరిగేనా..?










## అపెక్స్ జేసీసీనా.. స్టాండర్డైజేషన్ కమిటీనా..?

## కార్మికుల్లో కొనసాగుతున్న గందరగోళం

**మంచిర్యాల, 26,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** 2025-2026 సంవత్సరానికి సంబంధించి బొగ్గు గని కార్మికుల బోనస్ (పీఎల్ఆర్) నిర్ధారణ కోసం అపెక్స్ జేసీసీ (అపెక్స్ జాయింట్ బైపార్టైట్ కమిటీ) సమావేశం నిర్వహిస్తారా.. లేక స్టాండర్డైజేషన్ కమిటీ సమావేశం ద్వారా బోనస్‌ను ఖరారు చేస్తారా అనే అంశంపై కార్మికుల్లో తీవ్ర గందరగోళం నెలకొంది. అయితే, ఇప్పటివరకు అందుతున్న సమాచారం ప్రకారం యాజమాన్యం అపెక్స్ జేసీసీ సమావేశం నిర్వహించి బోనస్‌ను ఖరారు చేయాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో బోనస్ నిర్ధారణ సమావేశంలో తమను కూడా భాగస్వామ్యం చేయాలని కోరుతూ ఐఎన్‌టీయూసీ (ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్) కోల్‌కతా హైకోర్టును ఆశ్రయించింది. బోనస్ ఖరారు చేసేందుకు అపెక్స్ జేసీసీ సమావేశం జరిగినా, స్టాండర్డైజేషన్ కమిటీ సమావేశం జరిగినా ఐఎన్‌టీయూసీని తప్పనిసరిగా భాగస్వామ్యం చేయాలని ఆ సంఘం వాదిస్తోంది. దీనిపై కోల్‌కతా హైకోర్టులో దాఖలైన పిటిషన్ మరో ఒకటి, రెండు రోజుల్లో విచారణకు వచ్చే అవకాశం ఉందని ఐఎన్‌టీయూసీ నాయకుడు ఒకరు తెలిపారు. మరోవైపు సెప్టెంబర్ 3న జరిగిన అపెక్స్ జేసీసీ సమావేశంలో ఐఎన్‌టీయూసీని చేర్చుకోకపోవడంపై మహానది కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ (ఎంసీఎల్) పరిధిలోని ఐఎన్‌టీయూసీ అనుబంధ యూనియన్ ఓసీఎంఎస్ డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసింది. యాజమాన్యం అన్యాయమైన కార్మిక విధానాలకు పాల్పడుతోందని ఆరోపిస్తూ దాఖలు చేసిన ఈ ఫిర్యాదుపై సెప్టెంబర్ 30న విచారణ జరగనుంది.

**సెప్టెంబర్ 3న జరిగిన అపెక్స్ జేసీసీ సమావేశంలో..**

సెప్టెంబర్ 3న జరిగిన అపెక్స్ జేసీసీ సమావేశంలో ఇద్దరు యూనియన్ ప్రతినిధులు బోనస్‌ను అపెక్స్ జేసీసీలోనే ఖరారు చేయాలని సూచించగా, మరో యూనియన్ ప్రతినిధి దీనిని వ్యతిరేకించినట్లు సమాచారం. ఇదే సమయంలో ఐఎన్‌టీయూసీని కూడా చర్చల్లో భాగస్వామ్యం చేయాలని ఏఐటీయూసీ, సీఐటీయూ ప్రతినిధులు యాజమాన్యానికి సూచించినట్లు తెలుస్తోంది.

**అక్టోబర్ 3 లేదా 4న సమావేశం...?**

ఐఎన్‌టీయూసీకి సంబంధించిన వివాదం కారణంగానే యాజమాన్యం బోనస్ ప్రక్రియను అపెక్స్ జేసీసీ ద్వారా పూర్తి చేయాలని చూస్తోందని ఆ సంఘానికి చెందిన నాయకుడు పేర్కొన్నట్లు సమాచారం. పరిస్థితులు అనుకూలిస్తే 2026 అక్టోబర్ 3 లేదా 4 తేదీల్లో పీఎల్ఆర్ బోనస్ నిర్ణయించేందుకు అపెక్స్ జేసీసీ సమావేశం జరిగే అవకాశం ఉందని ఓ సభ్యుడు తెలిపారు. ప్రస్తుతం కోల్ ఇండియా కార్మికుల దృష్టి కోల్‌కతా హైకోర్టులో దాఖలైన పిటిషన్‌పై జరగనున్న విచారణతో పాటు భువనేశ్వర్‌లోని డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్ వద్ద సెప్టెంబర్ 30న జరగనున్న విచారణపైనే ఉంది. ఈ రెండు పరిణామాల అనంతరం 2026 సంవత్సరానికి సంబంధించిన పీఎల్ఆర్ బోనస్ సమావేశం ఏ వేదికలో, ఎప్పుడు జరుగుతుందనే దానిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# వయోవృద్ధుల సంక్షేమం, సాధికారతకు ప్రత్యేక కార్యక్రమాలు

**అక్టోబర్ 1న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు**

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, 26,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** వయోవృద్ధుల సంక్షేమం, సాధికారత కోసం ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం--2026ను పురస్కరించుకొని నిర్వహించనున్న వయోవృద్ధుల సంక్షేమం, సాధికారత వారోత్సవాలకు సంబంధించిన గోడ ప్రతులను శనివారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో ఆవిష్కరించారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధుల ఆరోగ్యం, భద్రత, డిజిటల్ అవగాహన, సామాజిక అనుసంధానం, చట్టపరమైన హక్కులు, సంక్షేమంపై వారోత్సవాల్లో భాగంగా వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 28న సైబర్ భద్రత, డిజిటల్ అక్షరాస్యత, వయోవృద్ధులపై వేధింపుల నుంచి రక్షణపై అవగాహన కార్యక్రమాలు, 29న తరతరాల మధ్య అనుబంధం, పరస్పర అభ్యాసం, 30న చురుకైన వృద్ధాప్యం, ఆరోగ్య పరిరక్షణతో పాటు వాకథాన్ నిర్వహించనున్నట్లు చెప్పారు. అక్టోబర్ 1న రాష్ట్ర, జిల్లా స్థాయిలో అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. తల్లిదండ్రులు, వయోవృద్ధుల పోషణ మరియు సంక్షేమ చట్టం--2007, నియమాలు--2011 ప్రకారం వయోవృద్ధులకు అందుబాటులో ఉన్న హక్కులు, రక్షణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు. వయోవృద్ధులపై నిర్లక్ష్యం, వేధింపులు లేదా ఇతర సమస్యలు ఎదురైతే సంబంధిత అధికారులను సంప్రదించాలని



సూచించారు. వయోవృద్ధుల సంక్షేమం, రక్షణ కోసం హెల్ప్‌లైన్ 14567, పోలీస్ హెల్ప్‌లైన్ 100ను సంప్రదించి సహాయం పొందవచ్చని తెలిపారు. కుటుంబ సభ్యులు, సమాజంలోని ప్రతి ఒక్కరూ వయోవృద్ధులకు గౌరవం, భద్రత, సహకారం అందించి వారి సంతోషకరమైన, ఆరోగ్యకరమైన జీవనానికి తోడ్పడాలని కోరారు.

**వయోవృద్ధులకు ఉచిత మెగా వైద్య శిబిరం**

వృద్ధాప్య గృహాల కోసం సామర్థ్య నిర్మాణ కార్యక్రమాల్లో భాగంగా జిల్లాలోని వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌లో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించినట్లు కలెక్టర్ తెలిపారు. శిబిరంలో వయోవృద్ధులకు బీపీ, షుగర్, కంటి పరీక్షలతో పాటు ఎముకల సాంద్రత పరీక్షలు నిర్వహించారు. వయస్సుతో వచ్చే కీళ్ల నొప్పులు, మానసిక ఒత్తిడి, జ్ఞాపకశక్తి సంబంధిత సమస్యలపై వైద్యులు కౌన్సెలింగ్ అందించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# వాస్తవ లాభాల వాటా ప్రకటించి కార్మికులకు 40 శాతం లాభాల వాటా చెల్లించాలి

**శాంతిగని లాంగ్‌వాల్ ప్రాజెక్ట్ ఎస్ఓఎంకు టీఎన్‌టీయూసీ వినతిపత్రం**

**మంచిర్యాల, 26,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):** సింగరేణి యాజమాన్యం 2025--26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించి, కార్మికులకు 40 శాతం లాభాల వాటాను చెల్లించాలని డిమాండ్ చేస్తూ శాంతిగని లాంగ్‌వాల్ ప్రాజెక్ట్ ఎస్ఓఎంకు టీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఆర్థిక సంవత్సరం ముగిసి ఐదు నెలలు గడుస్తున్నా లాభాల వాటాను ప్రకటించకపోవడంతో కార్మికుల్లో ఆందోళన నెలకొంటోందని నాయకులు అన్నారు. సింగరేణి కాలరీస్ సంస్థ ప్రగతికి కార్మికులే పునాదులుగా నిలుస్తున్నారని అన్నారు. 2025--26 ఆర్థిక సంవత్సరానికి 60 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని నిర్దేశించగా 50 మిలియన్ టన్నుల ఉత్పత్తిని సాధించిందని తెలిపారు. సింగరేణికి వచ్చిన వాస్తవ లాభాలను ప్రకటించి, కార్మికులకు 40 శాతం లాభాల వాటా చెల్లించే తేదీని వెంటనే ఖరారు చేయాలని డిమాండ్ చేశారు. గత సంవత్సరం కాంట్రాక్ట్ కార్మికులకు రూ.5 వేల లాభాల వాటా చెల్లించారని, ఈసారి కూడా పర్మినెంట్ కార్మికులతో సమానంగా కాంట్రాక్ట్ కార్మికులకు లాభాల వాటా చెల్లించాలని కోరారు. ఈ మేరకు సింగరేణి సీఎండీకి కూడా విజ్ఞప్తి చేశారు. అలాగే పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, సొంత ఇంటి పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతన చట్టం ప్రకారం నెలకు రూ.26 వేల కంటే తక్కువ కాకుండా వేతనం చెల్లించాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కోరారు. కోల్ ఇండియాలో మాదిరిగా సింగరేణిలోనూ ఫస్ట్ కేటగిరీ వేతనం చెల్లించాలని, సీపీఆర్ఎంఎస్‌లో అధికారులు, కార్మికులకు ఎలాంటి వ్యత్యాసం లేకుండా రూ.25 లక్షల వైద్య సౌకర్యం కల్పించాలని అన్నారు. రిటైర్డ్ కార్మికులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెన్షన్ పెంచాలని డిమాండ్ చేశారు. సింగరేణిలోని అండర్‌గ్రౌండ్, ఓపెన్‌కాస్ట్ గనుల్లో పనిచేస్తున్న కార్మికులకు సరైన పనిముట్లు అందక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. మైన్స్ కమిటీలో సమస్యను పరిష్కరించాల్సిన గుర్తింపు కార్మిక సంఘం ధర్నాలు చేయడం సిగ్గుచేటని విమర్శించారు. కార్మికులకు అవసరమైన పనిముట్లను తక్షణమే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోల్‌బెల్ట్ ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. సింగరేణి వాస్తవ లాభాలను తక్షణమే ప్రకటించి కార్మికులకు 40 శాతం లాభాల వాటా చెల్లించకపోతే టీఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో అన్ని జీఎం కార్యాలయాల ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపడతామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి టీ. మణిరాంసింగ్, శాంతిగని ఫిట్ సెక్రటరీ జి. శంకర్, టీఎన్‌టీయూసీ ఏరియా ఆర్గనైజర్ బొల్లు మల్లయ్య, గజ్జె దుర్గయ్య, ఐతర వేణి హరీష్, పి. శ్రావణ్‌కుమార్, ప్రవాస దుర్గయ్య, పుల్లూరి పోచమల్లు, ఎం.డి. అన్వర్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నిమజ్జన శోభాయాత్ర పూర్తి అయ్యే వరకు క్షేత్రస్థాయిలో పరిశీలించిన డీసీపీ ఏ.భాస్కర్

## నిర్వాహకులు, యువకులతో మాట్లాడి శాంతియుత వాతావరణంలో నిమజ్జనం నిర్వహించాలని సూచనలు

**మంచిర్యాల, 26,సెప్టెంబర్ (ప్రజాజ్యోతి):**రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ పరిధిలోని మంచిర్యాల పట్టణంలో జరుగుతున్న వినాయక నిమజ్జనోత్సవ శోభాయాత్రను మంచిర్యాల డీసీపీ ఏ.భాస్కర్ శుక్రవారం నుంచి శనివారం వరకు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఏసీపీ ఆర్.ప్రకాష్, మంచిర్యాల టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్ రావుతో కలిసి పట్టణంలోని రాజీవ్ నగర్, గాంధీ నగర్, గోపాల్‌వాడ ప్రాంతాల్లో కాలినడకన పర్యటించి నిమజ్జన శోభాయాత్ర జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా శోభాయాత్రలో పాల్గొంటున్న నిర్వాహకులు, యువకులతో డీసీపీ మాట్లాడారు. పోలీసుల సూచనలు, నిబంధనలు పాటిస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా నిర్వహించాలని సూచించారు. నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా పోలీసులకు నిర్వాహకులు సహకరించాలని డీసీపీ కోరారు. ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన సూచించారు.



### తెల్లవారుజాము వరకు సాగిన నిమజ్జనాలు

మంచిర్యాల పట్టణంలో వినాయక నిమజ్జన వేడుకలు శుక్రవారం రాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు ఘనంగా కొనసాగాయి. పోలీసుల పటిష్ట బందోబస్తు మధ్య గణేష్ విగ్రహాల శోభాయాత్ర ప్రశాంతంగా సాగింది. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టారు. జిల్లాలోని రాయపట్నం, పెద్దపల్లి ప్రాంతంలోని గోదావరిఖని వద్ద గోదావరి నదిలో గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేశారు. నిమజ్జన కార్యక్రమాలు సజావుగా జరిగేలా పోలీసులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది సేవలందించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టారు. హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిమజ్జన కార్యక్రమాల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులు, నిర్వాహకులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడికి వీడ్కోలు పలికారు.

# గిరిజన యువత నైపుణ్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలి








## వైటిసి ఉట్నూర్‌లో సర్టిఫికే షన్ ప్లేస్‌మెంట్ కార్యక్రమం

**ఉట్నూర్, సెప్టెంబర్ 26, (ప్రజా జ్యోతి)** గిరిజన యువతకు నైపుణ్య శిక్షణ అందించి, మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పిం చడంతో పాటు వారిని ఆర్థి కంగా స్వావలంబులుగా తీ ర్చిదిద్దడమే లక్ష్యంగా యూత్ ట్రెనింగ్ సెంటర్ (వైటిసి), ఉట్నూర్ ఆధ్వర్యంలో సర్టి ఫికేషన్, ప్లేస్‌మెంట్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐ టీడీఏ ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి మంద మకరంద్, ముఖ్య అతిథిగా హాజర య్యారు. కార్యక్రమంలో ఏపిఓ జనరల్ జాదవ్ వ సంత్ రావు, ఏపిఓ పివిటిజి ఆత్రం భాస్కర్,డిడి అశోక్, డిప్యూటీ డిఈఓ గోడం చందన్, డిహెచ్ఎస్ఓ సందీప్, ఐటిఐ-ఏటిసి ప్రిన్సిపాల్ ఆర్. శ్రీనివాస్, జెడిఎం నాగ భూషణ్ తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైటిసి ద్వారా వివిధ నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను విజయవంతంగా పూర్తి చేసిన గిరిజన యువతకు అధికారులు సర్టిఫికెట్లను అందజేశారు. శిక్షణ అనంతరం వివిధ సంస్థల్లో ప్లేస్ మెంట్ పొందిన అభ్యర్థుల ను అధికారులు అభినందించి, వారి భవిష్యత్ ఉద్యోగ జీవితానికి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరంద్, ఐఏఎస్ మాట్లాడుతూ, గిరిజన యువతకు అందిస్తున్న నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యతో పాటు నైపుణ్యాలు, క్రమశిక్షణ, ఆత్మవిశ్వా సం, సమయ పాలన, కష్ట పడి పనిచేసే తత్వం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. శి క్షణ ద్వారా పొందిన నైపు ణ్యాలను ఉద్యోగ జీవితం లో సమర్థవం తంగా విని యోగించుకొని మంచి అవ కాశాలను అందిపుచ్చు కో వాలని యువతకు సూచిం చారు. శిక్షణ పూర్తి చేసిన అ భ్యర్థుల కృషి, క్రమశిక్షణ, ప్రతిభను అధికారులు ప్రశం సించారు. లభించిన ఉద్యో గ అవకాశాలను సద్విని యోగం చేసుకొని తమ కుటుంబాలకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఉద్యో గంలో నైపుణ్యాలను మరింతగా అభివృద్ధి చేసుకుం టూ భవిష్యత్‌లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని సూచించారు. గిరిజన యువ త కు మార్కెట్ అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణ అందిస్తూ, వారికి ఉపాధి అవకాశాలు కల్పించడంలో వైటిసి ఉట్నూర్ చేస్తున్న కృషిని అధికారులు అభినం దించారు. నైపుణ్యాభివృద్ధి ద్వారా యువతకు ఉపాధి, ఆర్థిక స్వావలంబన, సాధి కారత కల్పించేందుకు మరిన్ని కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సర్టిఫికేషన్, ప్లేస్‌మెంట్ కార్యక్రమం గిరిజన యువతలో ఆత్మవిశ్వా సాన్ని పెంపొందించడంతో పాటు, తమ భవిష్యత్తును స్వయంగా నిర్మించుకునేం దుకు ప్రేరణనిచ్చింది. యు వత భవిష్యత్ ప్రగతికి అవ సరమైన సహకారం, మార్గ దర్శకత్వం, ప్రోత్సాహం అం దిస్తామని అధికారులు తెలిపారు.

## ఆదిలాబాద్ వినాయక శోభాయాత్ర ఘటనపై సమగ్ర విచారణ జరపాలి

ఎమ్మెల్యే పాయల శంకర్



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 26,(ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ వినాయక నిమజ్జన శోభాయాత్ర సంద ర్భంగా హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, మండపాల నిర్వాహకులు ఎదుర్కొన్న ఇబ్బందులపై ఎమ్మెల్యే పాయల్ శంకర్ తీవ్రంగా స్పందించారు. శుక్రవారం రాత్రి వినాయక శోభాయాత్ర ప్రారంభమైన అనంతరం నిమజ్జనం త్వరగా పూర్తి చేయాలంటూ పోలీసులు మండ పాల నిర్వాహకులు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులపై ఒత్తిడి తీసుకువచ్చారని, కొన్ని బ్యాండ్లను ధ్వంసం చేసినట్లు నిర్వాహకులు తమకు వివరించారని ఎమ్మెల్యే తెలిపారు. ఈ పరిణా మాల నేపథ్యంలో హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు న్యాయం కోరుతూ అంబేద్కర్ చౌక్ వద్ద రోడ్డుపై నిర సనకుదిగారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే పా యల్ శంకర్, జిల్లా కలెక్టర్ అక్కడికి చేరుకుని కమిటీ సభ్యులతో మాట్లాడారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను సేకరించి సమగ్ర విచారణ జరిపిస్తా మని, వాస్తవాలు వెలుగు లోకి తీసుకువచ్చి తగిన చర్యలు తీసుకునేలా చూస్తా మని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ, ప్రజల విశ్వాసాలు, సంప్రదాయాలకు అనుగుణంగా హిందూ పండుగలను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధ లతో నిర్వహించుకు నేందు కు జిల్లా యంత్రాంగం, పోలీస్ శాఖ, సహకరించాలని కోరారు. పండుగల సంద ర్భంగా శాంతిభద్రతలను కాపాడటం ఎంత ముఖ్యమో, భక్తుల మనోభావాలను గౌర వించడం కూడా అంతే ము ఖ్యం. చట్టపరమైన నిబంధ నలను పాటిస్తూ ఉత్సవా లు సజావుగా జరిగేలా అధి కారులు నిర్వాహకులకు స హకరించాలి" అని ఎమ్మెల్యే పాయల్ శంకర్ కోరారు.

## ఖానాపూర్ లో ప్రశాంతంగా గణపతి నిమజ్జనాలు

ఆకట్టుకున్న వివిధ పాఠశాల విద్యార్థుల నృత్య ప్రదర్శనలు

ఊపిరి పీల్చుకున్న పోలీసులు అధికార గణం



**ఖానాపూర్ సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)** గణేష్ నవరాత్రుల్లో భాగంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో శుక్రవారం రాత్రి ప్రారంభమైన శోభయాత్ర శనివారం ఉదయం 10 గంటల వరకు సాగి స్థానిక పవిత్ర ఉత్తర వాహిని గోదావరి నదిలో పట్టణంలో ముఖ్యమైన 14 విగ్రహాలను నిమజ్జనం చేశారు ఈ సందర్భంగా ఖానాపూర్ తెలంగాణ చౌక్‌లో శుక్రవారం రాత్రి నుంచి సుమారు తెల్లవారుజాము వరకు హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వివిధ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులచే డాన్స్ ప్రోగ్రాం నిర్వహణ ఆకట్టుకుంది నిమజ్జనం సందర్భంగా స్థానిక సీఐ కటకం సత్యనారాయణ ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో పోలీసులను మహిళా పోలీసులను మొహరింపజేసి ఖానాపూర్ ఎస్సైలు రాహుల్ గైక్వాడ్ వెంకటేశ్వర రావుల సమక్షంలో పారి బందోబస్తు ఏర్పాటు చేయగా స్థానిక తహసిల్దార్ సుజాత రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక మహేందర్ మున్సిపల్ కమిషనర్ సుందర్ సింగ్ హిందూ ఉత్సవ సమితి నిర్వాహకులు అల్లాడి వెంకటేశ్వర్లు అధ్యక్ష కార్యదర్శులు మంత్రరాజం సురేష్ శెట్టి శ్యామోహన్రావు కౌన్సిలర్లు రాజు రా సత్యం నిమ్మల రమేష్,గుమ్ముల ఆనంద్ మేష పోసవ బండి పెల్లి సింధుజ బొప్పరపు సత్యవతి తుడసం ఇందిరా గొర్రె తిరుమల గంగాధర్ లతోపాటు ఆయా మండపాల అధ్యక్ష కార్యదర్శులు నిర్వాహకులు యువజన సంఘాలు గ్రామ పెద్దలు పాల్గొని శాంతియుతంగా జరిగేందుకు కృషి చేశారు సంస్కృత కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయా పాఠశాలలకు హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో మేమంటోలను అందజేశారు

## పార్కింగ్ బయట.. బైక్‌లు లోపల!




నేరడిగొండ, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):నేరడిగొండ మండల కార్యాలయంలో ద్విచక్ర వాహనాల పార్కింగ్ వ్యవహారం చర్చనీయాంశం గా మారింది. కార్యాలయ ప్రాంగణంలో పార్కింగ్‌కు ప్రత్యేక స్థలం ఉన్నప్పటికీ, ఉద్యోగులు గదుల్లోనే బైక్‌లను నిలుపుతుండటం పట్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. కుర్చీలు, రికార్డుల అలమారల మధ్య వాహనాలను ఉంచడంతో పనుల నిమిత్తం వచ్చే అర్జీదారులకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. ఇది కార్యాలయ నిర్వహణపై కూడా ప్రభావం చూపుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, గదుల్లో బైక్‌లు నిలపకుండా పార్కింగ్ వ్యవస్థను క్రమబద్ధీకరించాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మస్కాపూర్ స్టీల్ బ్యాంక్‌కు పదివేల విలువగల 100 ప్లేట్ల విరాళం ఉపాధ్యాయులు అంజయ్య



ఖానాపూర్ సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి) ఖానాపూర్ మండలంలోని మస్కాపూర్ స్టీల్ బ్యాంక్ కు ఆ గ్రామంలోని హైస్కూల్లో తెలుగు ఉపాధ్యాయులు వెన్నం అంజయ్య 10 వేల రూపాయల విలువ చేసే 100 స్టీల్ ప్లేట్లను సమకూర్చడానికి తన సమ్మతిని తెలుపుతూ గ్రామ కార్యదర్శి జవాదే రాజుకు శనివారం సమాచారం అందించారు. గ్రామాన్ని ప్లాస్టిక్ రహితం గా మార్చేందుకు స్టీల్ బ్యాంక్ ను ఏర్పాటు చేయాలని కొన్ని రోజుల క్రితం గ్రామ పంచాయతీ పాలక వర్గం తీర్మానించింది. దీన్ని దృష్టి లో పెట్టుకొని, శనివారం ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు అంజయ్య తెలిపారు. ప్లాస్టిక్ వాడకం వల్ల పర్యావరణంతో పాటు మానవ మనుగడకు, పశుసంపదకు తీవ్ర ముప్పు వాటిల్లుతోందని, శుభకార్యాలు, ఇతర వేడుకల్లో ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని తగ్గించాలని ఆయన కోరారు. భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కాగా పర్యావరణ పరిరక్షణ కోసం ఉపాధ్యాయులు వెన్నం అంజయ్య చూపిన చొరవను, సేవాభావాన్ని పలువురు అభినందించారు.

# కస్బా ఉన్నత పాఠశాల భవంతిని బీసీ బాలుర వసతి గృహంగా వినియోగించాలి





త్వరితగతిన ఏర్పాట్లు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి ,సెప్టెంబర్ 26 ,( ప్రజాజ్యోతి ).నిర్మల్ పట్టణంలోని కస్బా ఉన్నత పాఠశాల భవంతిని బీసీ బాలుర సంక్షేమ వసతి గృహంగా వినియోగించేందుకు అవసరమైన ఏర్పాట్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టర్ కస్బా ఉన్నత పాఠశాల భవంతిని పరిశీలించారు. ఖాళీగా ఉన్న భవంతిని బీసీ విద్యార్థుల వసతి గృహంగా మార్చి, వీలైనంత త్వరగా విద్యార్థులకు అందు బాటులోకి తీసుకురావాలని సూచించారు. భవంతిలో అవసరమైన మార్పులు, మరమ్మతులు చేపట్టి, విద్యార్థులకు అనుకూలమైన వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. వసతి గృహం పరిసరాలను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని, విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. వసతి గృహం అందుబాటులోకి వస్తే బీసీ విద్యార్థులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. కలెక్టర్ వెంట డీఈవో భోజన్న, బీసీ, మైనార్టీ సంక్షేమ అధికారులు శ్రీనివాస్, దయానంద్, సహాయ బీసీ సంక్షేమ అధికారి సత్యనారాయణ, తహసీల్దార్ రాజు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సిరికొండలో కోలాహలంగా పోషణ మాస వేడుకలు

### ఆరోగ్యమే మహాభాగ్యం! ఐసిడిఎస్ సూపర్ వైజర్ సుమలత




సిరికొండ, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)సిరికొండ మండల కేంద్రంలోని అంగన్వాడీ సెంటర్-1 నందు 'పోషణ మాసం' పురస్కరించుకుని శనివారం రోజున ప్రత్యేక కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సుమలత ముఖ్య అతిథిగా హాజరై, అంగన్వాడీ టీచర్ సుప్రియ ఆధ్వర్యంలో మహిళలు, గర్భిణీలు, బాలింతలు మరియు కిషోర బాలికలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ సుమలత మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ పోషకాహార ప్రాముఖ్యతను గుర్తించాలని, రోజువారీ ఆహారంలో పౌష్టికాహారాన్ని భాగం చేసుకోవాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు సరైన ఆహార నియమాలు పాటించడం ద్వారా రక్తహీనత (ఎనీమియా) నుంచి రక్షణ పొందవచ్చని, పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు పోషకాహారమే పునాది అని ఆమె స్పష్టం చేశారు. అనంతరం 9వ పోషణ మాసోత్సవాల ప్రాముఖ్యతను వివరిస్తూ, స్థానికంగా లభించే ఆకుకూరలు, కూరగాయలు, గుడ్లు, పాలు, తృణధాన్యాలను ప్రతిరోజూ క్రమం తప్పకుండా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొడ్డు దత్తాత్రి, నాయకులు బత్తుల అశోక్, అంగన్వాడీ సిబ్బంది, మహిళలు మరియు చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బానిసత్వ విజ్ఞప్తి కోసమే చాకలి ఐలమ్మ పోరాటం

131వ జయంతి వేడుకల్లో

జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు సట్ల శంకర్ వెల్లడి




ఖానాపూర్ సెప్టెంబర్ 26( ప్రజా జ్యోతి )చాకలి(చిట్యాల) ఐలమ్మ 131వ జయంతి వేడుకలను ఖానాపూర్ పట్టణ రజక సంఘం ఆధ్వర్యంలో పట్టణాధ్యక్షుడు దొనకంటి లింగేష్ నేతృత్వంలో రజక సంఘ భవనంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భూమికోసం, భుక్తి కోసం, బానిసత్వ విముక్తి కోసం ఐలమ్మ చేసిన పోరాటాన్ని మరువరాదని, ఆమె సేవలు చిరస్మరణీయమని నిర్మల్ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు సట్ల శంకర్ అన్నారు ఈ సందర్భంగా పలువురు రజక నాయకులు నాయకులు మాట్లాడుతూ 50 ఏళ్లు నిండిన వృత్తిదారులకు ప్రభుత్వం పింఛన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. రజక వృత్తిదారుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. కోటి ఉమెన్స్ కాలేజీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నిర్మల్ జిల్లా గౌరవాధ్యక్షుడు సట్ల సర్వయ్య, జిల్లా కార్య నిర్వాహక అధ్యక్షుడు సట్ల శంకర్, సట్ల రాజేందర్, సట్ల శశిధర్ , నిమ్మల సాయి, అగుట్ల వినోద్, నవీన్, ఆగుట్ల రాజన్న తదితరులు పాల్గొన్నారు. ఆశయలను కులస్తులు అలవర్చుకోవాలని ఈ సందర్భంగా పలువురు కోరారు.

## రామాలయ నిర్మాణానికి కృషి చేస్తా:

--కాంగ్రెస్ ఇంచార్జ్ ఆడే గజేందర్



**నేరడిగొండ సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):** లఖంపూర్ రామగిరి మహారాజ్ ఆశ్రమంలో శనివారం నిర్వహించిన 'అఖండ జ్యోతి సంపూర్ణం' కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆడే గజేందర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు ఆయనను శాలువాతో సత్కరించారు. అనంతరం ఆడే గజేందర్ మాట్లాడుతూ... లఖంపూర్ ఆశ్రమంలో త్వరలోనే రామాలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి, పనులు వేగవంతం చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆధ్యాత్మికతతో పాటు గ్రామీణ ప్రాంతాల సమగ్ర వికాసానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బద్దం పోత రెడ్డి, నాయకులు సద్దాం, మౌలానా, ఆశ్రమ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## సంకటములు బాపే పంచముఖ హనుమాన్

ఘనంగా పంచాంగం మొక్క హనుమాన్ ఆలయంలో10వ మాసోత్సవం లో పండితులు సందీప్ శర్మ



**ఖానాపూర్ సెప్టెంబర్ 26( ప్రజా జ్యోతి)** సంకటములను బాపి ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు కలిగించేది సంకట విమోచన పంచముఖ ఆంజనేయుడేనని వేద పండితులు నిమ్మగడ్డ సందీప్ శర్మ అన్నారు నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోశనివారం (పౌర్ణమి ) ఆంజనేయ స్వామి పూర్వాభాద్ర నక్షత్రం సందర్భంగా పంచముఖ ఆంజనేయ ఆలయంలో పదవ మాస ఉత్సవం జరిగింది మాసోత్సవంలో భాగంగా ఆలయ అర్చకులు తిరునగరి నందకిషోరాచార్యులు స్వామి వారికి ఉదయం 9:00 గం "లకు గణపతి పూజ తరువాత 9:30 గం "లకు పంచామృత అభిషేకం అనంతరం విశేష అష్టోత్తర శతనామ అర్చనా కార్యక్రమం హనుమాన్ చాలీసా పారాయణం అనంతరం హారతి అనంతరం వేద పండితులు నిమ్మగడ్డ సందీప్ శర్మ ఆధ్వర్యంలో నంద కిషోరాచార్యుల తోపాటు 10:00గం" లకు ఆంజనేయ స్వామి విశేష మూల మంత్ర హోమము నిర్వహించి తరువాత 11 గం" :30ని " లకు నైవేద్యం, హారతి మంత్రపుష్పం తీర్థ ప్రసాద వితరణ జరిపించారు అనంతరం మధ్యాహ్నం 12: 00గం " లకుఅన్న ప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది ఇందులో ఆలయ కమిటీ అధ్యక్షులు అల్లాడి వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షులు తుమ్మలపల్లి లక్ష్మణ్ కార్యదర్శి తోట హనుమంతు ఎడ్ల రాజేశ్వర్ భవాని రాజేశ్వర్ సింగ్ లక్ష్మీనారాయణ బాలసంకుల రాజేందర్ లు కార్యక్రమాలనుసమీక్షించారు ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి మాజీ అధ్యక్షుడు రాచమల్ల రాజశేఖర్ సీనియర్ జర్నలిస్ట్ మంత్రరాజనం దేవేందర్ మాజీ మార్కెట్ చైర్మన్ సక్కరం శ్రీనివాస్ పడగల అశోక్ తదితరులు పాల్గొన్నారు

# వి బి జి రామ్ జి పనుల సువర్తవంతంగా నిర్వహించాలి ఎంపీడీవో రాథోడ్ రాధా





**ఖానాపూర్ సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)** పల్లెల్లో జరిగేవీబి జీ రాంజీ పనుల ప్రతిపాదనలు చేసి సమర్థవంతంగా నిర్వహించుకోవాలని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిని రాథోడ్ రాధా అన్నారు ఖానాపూర్ మండలంలోని సర్పంచ్లకు పంచాయతీ కార్యదర్శులకు ఫీల్డ్ అసిస్టెంట్లకు విబిజీ రాంజీ 375 కొత్త పనులకు సంబంధించిన మార్గదర్శకాలను రాధా రాథోడ్ వివరించారు గ్రామానికి ప్రజలకు ఉపయోగపడే పనులను గుర్తించి పనులను గ్రామ సభలో తీర్మానం చేయాలని అన్నారు అలాగే కొత్త పనులు గ్రామాల్లో బస్సు షెల్టర్లు, పుట్టగొడుగుల పెంపకం, కూరగాయల సాగు, సోలార్ల నిర్మాణం, పాఠశాలలో మరుగుదొడ్ల రిపేర్ల తదితర పనులను చేపట్టి గ్రామాలను అభివృద్ధి దశలో తీసుకెళ్లాలని ఆదేశించారు అనంతరం గ్రామపంచాయతీ మ్యాపు వేసి సర్పంచులకు పంచాయతీ సెక్రటరీలకు గ్రామాన్ని ఎలా అభివృద్ధి పరచాలో అవగాహన కల్పించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు టి ఎ లు ఏపీవో ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల్లో పారదర్శకత పాటించాలి

## -- 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికలో అధికారులు





**నేరడిగొండ సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల నిర్వహణలో నిబంధనలు పాటిస్తూ పూర్తి పారదర్శకత వహించాలని అధికారులు స్పష్టం చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతువేదికలో 16వ విడత ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ డీఆర్డీవో, డీవీవో, ఎంపీడీవో గంగాసాగర్ రెడ్డి హాజరై మండలంలో చేపట్టిన వివిధ పనులపై అధికారులతో సమీక్ష జరిపారు. ఆయా గ్రామాల్లో నిర్వహించిన పనుల రికార్డులు, మస్టర్లు, కూలీల హాజరు శాతం మరియు నిధుల వినియోగాన్ని వివరంగా పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. ప్రభుత్వ నిధులను దుర్వినియోగం కాకుండా సక్రమంగా వినియోగించాలని, పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గ్రామీణ ప్రాంత పేద కూలీలకు తగినంత ఉపాధి కల్పిస్తూనే, గ్రామ అభివృద్ధికి ఉపయోగపడే పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని ఆదేశించారు. ఈ ప్రజావేదికలో ఏపీవో వసంత్, ఎస్టీఎం, ఎస్ఆర్పీలు, డీఆర్పీలు, ఈజీఎస్ సిబ్బంది, గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులు (ఎఫ్ఏలు) తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో నృత్య పోటీల్లో సత్తా చాటిన పాతల్లాపూర్ విద్యార్థులు

పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు చే అవార్డు ప్రశంసించిన సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి



**ఖానాపూర్ సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)** ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా హైదరాబాదులోని శిల్ప గ్రామంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి నృత్య పోటీల్లో నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని పాతల్లాపూర్ గ్రామానికి చెందిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాత ఎల్లాపూర్ విద్యార్థుల అద్భుత ప్రదర్శ తో ఆకట్టుకొని రాష్ట్రస్థాయి ప్రథమ బహుమతి సాధించారు ఈ మేరకు హైదరాబాదులోని శిల్పారామం లోని కళావేదికలో తెలంగాణరాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి విద్యార్థులను ప్రశంసించి అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆసూరి రమాదేవి ఉపాధ్యాయులు సాయి కృష్ణ శంకర్, రాణి సచ్చేందర్ తదితరులు పాల్గొన్నారు మొట్టమొదట మండల డివిజన్ జిల్లా స్థాయితో పాటు రాష్ట్రస్థాయిలో గ్రామ విద్యార్థులు అద్భుత నృత్య ప్రదర్శన చేసి అవార్డు అందుకున్న సందర్భంగా గ్రామ వీడీసి తో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిబ్బంది ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులను సాటి విద్యార్థులు అభినందించారు

## చాకలి ఐలమ్మ సేవలు చిర స్మరణీయం

**కాంగ్రెస్ నాయకులు కంది శ్రీనివాస్ రెడ్డి**

**ఐలమ్మ విగ్రహానికి పూల మాల వేసి ఘణంగా నివాళి**



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 26, (ప్రజా జ్యతి)** భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం నాడు నిజాం రజాకార్లకు, భూస్వాములకు ఎదురొడ్డి నిలిచిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇం చార్జి కంది శ్రీనివాస రెడ్డి కొనియాడారు. ఆమె జయంతిని పుస్కరించుకొని శనివారం ఆది లాబాద్ పట్ట ణంలోని రిమ్స్ వద్ద గల ఐలమ్మ విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళ్లు అర్పించారు. బడుగు బలహీన అణ గారిన వర్గాల అభ్యున్నతి కోసం ఆమె ఎంతో కృషి చేసారని గుర్తు చేసారు. ఆమె ఆశయాలకు అనుగు ణంగా నడుచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్ , ఆత్మ కమిటీ చైర్మన్ గిమ్మ సంతోష్ రావు, నాయకులు శాం తన్ రావు, కొండా గంగాధర్, రఫిక్, విట్టల్ రెడ్డి, షకీల్, సంటెన్న,ప్రభాకర్, సాహెబ్ రావు,భోరజ్ మండల నాయకులు బత్తుల శ్రీనివాస్, దీపక్ రావు, ప్రకాష్, అశోక్, నారాయణ, రాజన్న రజక సంఘం నాయకులు చిక్కా ల దత్తు తదితరులు పాల్గొ న్నారు.

## రిమ్స్ ఘటనలో మృతి చెందిన చిన్నారి కుటుంబాన్నిప రామర్శించిన మాజీ ఎంపీ

**ఆర్థిక సహాయాన్ని అందజే సీ ఆదుకుంటామని భరోసా**





**బజార్ హత్నూర్, సెప్టెంబర్ 26, (ప్రజా జ్యోతి)** రిమ్స్ అగ్ని ప్రమాదం ఘటన లోఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండలం లోని అనంతపూర్ గ్రామాని కి చెందిన నవ జాత శిశువు మృతి చెందడం తో వారి కుటుంబ సభ్యులను శని వారం మాజీ ఎంపీ, రాజ్ గోండ్ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూ రావు పరామర్శించి ఆర్థిక సహాయం చెశారు. ఈ సంద ర్భంగా సోయం మాట్లాడుతూ మృతుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరపు న ఐదు లక్షల రూపాలయ లు, ఇందిరమ్మ ఇళ్ళు మం జూరు చేసి ఆదుకుంటామని అన్నారు.అలాగే రిమ్స్ ఆ సుపత్రిలో అర్హులైన వారికీ రిమ్స్ ఆసుపత్రిలో కాంట్రాక్టు పద్దతిన ఉద్యోగం ఇప్పి స్తామని భరోసా కల్పించారు. సోయం వెంట అదిలా బాద్ డిసిసి అధ్యక్షులు డా క్టర్ నరేష్ జాదవ్, బోథ్ ని యోజకవర్గ ఇన్చార్జి ఆడే గజేందర్, జిల్లా గ్రంథాలయ సంస్థ చేర్మెన్ మల్లెపూల నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రా మస్తులు ఉన్నారు.

## 108 అంబులెన్స్‌లో సురక్షిత ప్రసవం

**మార్గమధ్యంలో పురుడు.. ఆడ శిశువుకు జననం**



**ఆసిఫాబాద్, సెప్టెంబరు 26 ప్రజా జ్యోతి** పురిటి నొప్పులతో ఆస్పత్రికి వచ్చిన గర్భిణికి మార్గ మధ్యంలో 108 అంబు లెన్స్‌లో సిబ్బంది సురక్షి తంగా ప్రసవం చేశారు. ఆసిఫాబాద్ మండలం దంపూర్ గ్రామానికి చెందిన కోరకటే వనిత కు పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకొచ్చారు. నెలలు నిండకపోవడంతో శిశువు బరువు తక్కువగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల మాతా శిశు ఆస్పత్రికి తరలించాలని వైద్యులు సూచించారు. దీంతో రెబ్బెన 108 అంబులెన్స్‌లో వనితను మంచిర్యాలకు తరలిస్తుండగా మందమర్రి సమీపంలో పురిటి నొప్పులు తీవ్రం అయ్యాయి. వెంటనే స్పందించిన ఈఎంటీ ప్రవీణ్ యాదవ్ అంబులెన్స్‌లోనే ప్రసవం చేయగా రాత్రి 1.48 గంటలకు ఆడ శిశువు జన్మించింది. అనంతరం తల్లి, శిశువును మంచిర్యాల మాతా శిశు ఆస్పత్రికి తరలించారు. సకాలంలో స్పందించి ప్రసవం చేసిన ఈఎంటీ ప్రవీణ్ యాదవ్, పైలట్ కొమురయ్యకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## అండర్ బ్రిడ్జి వద్ద పాకురు.. ప్రమాదాల బారిన వాహనదారులు

**బ్లీచింగ్ పౌడర్‌తో శుభ్రం చేయాలని స్థానికుల విజ్ఞప్తి..**





**తాండూర్ సెప్టెంబర్ 26 ప్రజాజ్యోతి** తాండూర్ మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్, పెట్రోల్ బంక్‌కు వెళ్లే అండర్ బ్రిడ్జి వద్ద వర్షపు నీరు నిలిచి పాకురు పేరుకుపోవడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారిపై పాకురు ఏర్పడి మార్గం జారుడుగా మారడంతో ద్విచక్ర వాహనదారులు, సైకిల్‌పై వెళ్లేవారు, చిన్న వాహనదారులు అదుపుతప్పి కిందపడుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ప్రతిరోజూ ఈ మార్గం గుండా రాకపోకలు సాగించే పలువురు పాకురును గమనించక జారిపడి స్వల్ప గాయాలపాలవుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వర్షాలు కురిసిన సమయంలో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోందని పేర్కొంటున్నారు.అండర్ బ్రిడ్జి వద్ద ఏర్పడిన పాకురును సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, రైల్వే అధికారులు ప్రమాదకర పరిస్థితిగా గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. బ్లీచింగ్ పౌడర్ తదితర చర్యలతో పాకురును తొలగించి, నీరు నిల్వ ఉండకుండా శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.ప్రమాదం జరిగి ప్రాణ నష్టం సంభవించిన తర్వాత స్పందించడం కాకుండా.. ముందు గానే అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి



**బోథ్, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి)** మండలంలోని దన్నూరు బి గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బానిస సంకెళ్ల విముక్తి కోసం పోరాటం సాగించిన గొప్ప మహిళ అని పేర్కొన్నారు. దొరల గడీల పాలన ను బద్దలు కొట్టిన ధీర వీర వనిత చాకలి ఐలమ్మ అని తెలిపారు. ప్రస్తుత మహిళలో కానికి ఆమె ఆదర్శవంతమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వినయ్ రెడ్డి, జక్క బాపు రెడ్డి, మల్కుల రాజు, సట్ల ప్రవీణ్, తోర్తి రాజేశ్వర్, ఆసాల సదాశివ్, కొండెంగల రవి, గంగయ్య, రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలతో నిర్మిత సమయంలో పనులు పూర్తి చేయాలి

**కేంద్ర గ్రంథాలయ నిర్మాణ పనులను పరిశీలించిన పీవో మంద మకరంద్, ఐఏఎస్**



**ఉట్నూర్, సెప్టెంబర్ 26, (ప్రజా జ్యోతి)** కేంద్ర గ్రంథాలయ నిర్మాణ పనులను నిర్నీత గడువు లోగా నాణ్యత ప్రమాణా లతో పూర్తి చేయాలనీ ఉ ట్నూర్ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరంద్ ఆదేశించారు.గిరిజన ప్రాంత విద్యార్థులు, యువతతో పాటు ప్రజలకు మెరుగైన విద్యా వనరులు అందించాలనే లక్ష్యంతో నిర్మిస్తున్న కేంద్ర గ్రంథాలయ (సెంట్రల్ లైబ్రరీ) నిర్మాణ పనులను సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీ డీఏ) ప్రాజెక్టు అధికారి మంద మకరంద్, ఐఏఎస్ శని వారం సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రం థాలయ భవన నిర్మాణ ప నుల పురోగతిని సంబంధిత అధికారులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధి కారులను పీవో ఆదేశించారు కేంద్ర గ్రంథాలయంలో విద్యార్థులు, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న గిరిజన యువతకు అవసరమైన పుస్తకాలు, అధ్యయన సామగ్రి అందుబాటులో ఉండేలా చ ర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే డిజిటల్ లె ర్నింగ్ సదుపాయాలు, విశా లమైన పఠన వాతావరణం, అవసరమైన మౌలిక వసతులు కల్పించేలా గ్రంథాలయా న్ని ఆధునిక సదుపాయాల తో అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు.కేంద్ర గ్రంథాలయం అందు బాటులోకి వస్తే గిరిజన వి ద్యార్థులు, యువతకు ఎం తో ప్రయోజనం చేకూరు తుందని పీవో పేర్కొన్నారు. ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువతకు అవసరమైన విద్యా వనరులు ఒకే చోట అందుబాటులోకి రావడంతో వారి విద్యా ప్ర మాణాలు, ఉద్యోగ అవకా శాలను మెరుగుపరచడంలో ఈ గ్రంథాలయం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. నిర్మాణ పనుల్లో నాణ్యత వి షయంలో ఎలాంటి రాజీ లేకుండా, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ నా ణ్యమైన నిర్మాణాన్ని నిర్ణీత సమయంలో పూర్తి చేయా లని సంబంధిత అధికారు లను పీవో మంద మకరందు ఆదేశించారు.

# రాష్ట్ర స్థాయి వైటీసీ పోటీల్లో నిర్మల్ జిల్లా విద్యార్థుల ప్రతిభ







**నిర్మల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 26 ,( ప్రజాజ్యోతి ).** హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి వైటీసీ పోటీల్లో నిర్మల్ జిల్లాకు చెందిన పాఠశాల, కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి బహుమతులు సాధించారు. కళాశాలల విభాగంలో జరిగిన నృత్య పోటీల్లో నిర్మల్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థినులు ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. ద్వితీయ సంవత్సరం బిపిసి విభాగానికి చెందిన ఎమ్. యోగిత, ఆర్. పూజ, హెచ్ఇసి విభాగానికి చెందిన జె. గంగోత్రి, చాకోల, ఎంపిసి విభాగానికి చెందిన వైభవలక్ష్మి, సిఇసి విభాగానికి చెందిన సమీత, దుర్గాదేవి, ఎంపిహెచ్‌డబ్ల్యూ విభాగానికి చెందిన ఎ. వైష్ణవి ప్రతిభ చాటి ఈ విజయం సాధించారు. అలాగే పాఠశాలల విభాగంలో ఖానాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినులు ప్రశంసనీయమైన ప్రదర్శన ఇచ్చి కన్సోలేషన్ బహుమతి కైవసం చేసుకున్నారు. ఈ విభాగంలో ఎమ్. వరలక్ష్మి, ఆర్. శృతి, ఎమ్. రక్షిత, ఎ. సంజన, ఎమ్. రమ్య, కె. మనోజ్ఞ, కె. అనన్య, ఎమ్. వైష్ణవి విజేతలుగా నిలిచారు. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటి జిల్లాకు మంచి పేరు తెచ్చిన విద్యార్థినులను విద్యాశాఖ అధికారులు, అధ్యాపకులు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

# రిమ్స్ అగ్ని ప్రమాద ఘటన ఒక గుణపాఠంగా తీసుకోవాలి





**వైద్యులు అంకితాబావం, సమిష్టి కృషితో పనిచేయాలి**

**సిఎం దృష్టికి రిమ్స్ సమస్యలు**

**రిమ్స్‌ను పూర్తి స్థాయిలో గాడిన పెడుతాం**

**ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 26, (ప్రజాజ్యోతి)** రిమ్స్ అగ్ని ప్రమాద ఘటనలో పసికందుల మరణాల ను ఒక గుణపాఠంగా తీసుకుని, అంకితభావం, సమిష్టి భాగస్వామ్యంతోపనిచేసేలా సంసిద్దులు కావాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ సూచించారు. శనివారం ఆయన రిమ్స్‌లోని అడిటోరియంలో డైరెక్టర్ జైసింగ్ రాథోడ్ తో కలిసి వైద్యులతో సమీక్ష స మావేశం ఏర్పాటు చేసి పలు విషయాలపై వారితో చర్చించారు. అగ్ని ప్రమాద ఘటనలో ప్రాణనష్టం పెరగకుండా ధైర్య సాహసాలు ప్రదర్శించిన పలువురు వైద్యులు,సిబ్బందిని సత్కరించి అభినందించారు. అనంతరం రిమ్స్ ఆవరణలో ఉన్న మెడికల్ షాప్ లను తనిఖీ చేశారు. ఔషదాల కొనుగోలుకు వచ్చిన రోగుల సహాయ కులతో మాట్లాడారు. రిమ్స్ మందులిస్తున్నారా...లేదా... మెడికల్ షాపుల్లో ఎందుకు కొనుగోలు చేయాల్సి వస్తోంది వంటివిషయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ పసికందుల మరణాలు రిమ్స్ ఆసుపత్రి చరిత్రలోనే ఒక దుర్గటనగా నిలిచిందని, ఇలాంటివి పునరావృతం కాకుండా రిమ్స్ ఆసుపత్రినిపటిష్టం చేసేలా కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. ఇక్కడికి వ చ్చేవారంతా నిరుపేద రోగు లేనని, మానవీయ దృక్ప థంతో వైద్యులు సేవలందించాలని సూచించారు. గాంధీ, ఉస్మానియా ఆస్పత్రుల స్థా యిలో ఇక్కడ రోగుల తాకిడి ఉందని, పూర్తి స్థాయిలో వైద్యులు,సిబ్బందిని నియ మించడంతో పాటు మౌళిక వసతులు కల్పించాల్సి ఉందన్నారు. దాదాపు 180కోట్లతో అంచనాలు రూపొందించడం జరిగిందన్నారు. రేపు ముఖ్యమంత్రితో జరిగే సమీక్షలోఇక్కడున్న సమస్యలు, కల్పించాల్సిన సౌకర్యాలను తెలియజేస్తానన్నారు. వైద్య కళాశాల, హాస్టల్, మెడికోల సమస్యలను సైతం ప్రస్తావిస్తానన్నారు. రిమ్స్ పూర్తి స్తాయిలో గాడిన పెట్టేలా కృతనిశ్చయంతో ముందుకు సాగుతామని వెల్లడించారు.

## మందపల్లిలో ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్( పెంబి) సెప్టెంబర్ 26( ప్రజా జ్యోతి )** పెంబి మండలం మందపల్లి గ్రామానికి చెందిన దేశవేణి లక్ష్మి నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి, నూతన గృహంలో వారు సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.

## సోషల్ మీడియా ప్రచారం తోనే పర్యాటక రంగానికి విశేష ఆదరణ

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**






**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 26,(ప్రజా జ్యోతి)** ఆదిలాబాదు జిల్లా లోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలను సోషల్ మీడియా వేదిక గా పూర్తిస్థాయిలో ప్రచారం కల్పిస్తున్నామని జిల్లా కలెక్ట ర్ రాజర్షిషా అన్నారు. శనివారం స్థానిక జడ్పీ సమావేశ మందిరం లో జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను కలె క్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ఘ నంగా ప్రారంభించారు. 'డిజిటల్ అజెండా అండ్ ఆర్టిఫి షియల్ ఇంటెలిజెన్స్ టురీడిజైన్ టూరిజం' అనే ఇతివృత్తంతో ఈ కార్యక్రమం సాగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కుంటాల, పొచ్చెర జలపాతాలు, మావల పార్కుతో పాటు కేస్లాపూర్ నాగోబా, జైనథ్, సిరిచెల్మ దేవాలయాల ప్రాముఖ్యతను వివరిస్తూ ఇ న్ ఫ్లుయెన్సర్లు రూపొంది స్తున్న రీల్స్, వీడియోలు యూట్యూబ్, ఇన్ స్టా గ్రామ్ లలో మిలియన్ల కొద్దీ వీక్షణలు సాధిస్తూ జిల్లాకు గొప్ప గుర్తింపు తెస్తున్నాయని ప్ర శంసించారు. అలాగే, హెరి టేజ్ అండ్ డిజిటల్ లైబ్రరీ మిషన్ ద్వారా ప్రాచీన తాళ పత్రాలు, రాజుల కాలం నాటి రాతప్రతులను ఆధునిక సాంకేతికతతో డిజి టల్ రూపంలో భద్రపరుస్తున్నట్లు తెలిపారు. అనంతరం పర్యటక శాఖ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు కలెక్టర్ నగదు బహుమతులు, ప్రశంస పత్రాలను అందజేసి అభినం దించారు. ఈ కార్యక్రమం లో డీఆర్‌డీఏ పీడీ రవీందర్ రాథోడ్, జిల్లా విద్యాశాఖ అధికారిని మాధవి,డీ ఐ ఈ ఓ జాదవ్ గణేష్, జిల్లా పర్యాటక అధికారి శాఖ రవి కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం



జిల్లా కలెక్టర్ రాజర్షి షా




**ఆదిలాబాద్ లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 26,(ప్రజా జ్యోతి)** వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి యువత కు ఆదర్శం అని ఆదిలాబా ద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు.జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో స్థానిక రిమ్స్ ఆసుపత్రి వద్ద వీరనారి చా కలి ఐలమ్మ 131వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎమ్మెల్యే పాయల్ శంక ర్ ముఖ్య అతిథులుగా హాజరై చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల లు వేసి ఘ నంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ సామాజిక సమానత్వం, ఆత్మ గౌరవం కోసం వీరనారి చాకలి ఐలమ్మ చేసిన పోరాటం చిరస్మరణీ యమని అన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె ప్రదర్శించిన ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తా యని పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ జీవిత చరిత్ర, ఆమె చేసిన పోరాటాలు, సమాజం కోసం అందించిన సేవలను ప్రతి ఒ క్కరూ గుర్తు చేసుకోవాలని, ఆమె ఆశయాలను ముందు కు తీసుకెళ్లేందుకు ప్రతి ఒ క్కరూ కృషి చేయాలని అన్నారు.ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ వీరనారి చాకలి ఇలమ్మ ధైర్యం, ప ట్టుదల, ఆత్మ గౌరవం కోసం చేసిన పోరాటం చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదిం చుకుందని అన్నారు. ఆమె స్ఫూర్తిని భవిష్యత్ తరాల కు అందించా ల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొ న్నారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఆర్ఎస్ చిత్రు, మున్సిపల్ చైర్మన్ బండారి అనూష, బిసి, ఇత ర సంఘాల ప్రతినిధులు, అ ధికారులు, సిబ్బంది, తదిత రులు పాల్గొన్నారు,

# గ్రామ పంచాయతీ, వీఓ అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలు వేగవంతం చేయాలి



## జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 26, (ప్రజా జ్యోతి)** జిల్లాలో వివిధ దశల్లో నిలిచిపోయిన గ్రామ పంచాయతీ, వీఓ అంగన్‌వాడీ భవ నాల నిర్మాణాలను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అధికారులను ఆదేశించారు.శనివారం సాయం త్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులు, సర్పంచులు, కాంట్రాక్టర్లతో నిర్వహించిన సమీక్షా సమావే శంలో కలెక్టర్ మాట్లాడారు. మధ్యలో నిలిచిపోయిన గ్రామ పంచాయతీ భవనాల పనులను వెంటనే పునః ప్రారంభించి పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణాలు ప్రారంభం కాని భవనాల మంజూరుల ను రద్దు చేసి, ఉపాధి హామీ పథకం, బీవీ జీ రాష్ట్ర లేదా ఇతర ప్రత్యా మ్నాయ నిధుల ద్వారా కొత్త గా మంజూరు చేసేందుకు చ ర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎస్సీ, ఎస్టీ ఎస్‌డీఎఫ్ నిధులతో మంజూరై మధ్యలో నిలిచిపోయిన పనులను పరిశీలించి, అవసరమైన చోట మంజూరులను రద్దు చేసి ప్రత్యామ్నాయని ధులతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటికే నిర్మాణాలు ప్రారంభమై వివిధ దశల్లో నిలిచిపోయిన జీపీ భవనాలను మ రమ్మతుల కింద చేపట్టి పూర్తి చేసేందుకు చర్యలు తీసు కోవాలని సూచించారు. వీఓ భవనాల నిర్మాణాలను అక్టో బర్‌లోగా పూర్తి చేయాలని, పెండింగ్‌లో ఉన్న పనుల న్నింటినీ నవంబర్ 15లోగా పూర్తిచేసేలా చర్యలు తీసు కోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇప్పటివరకు అందిన దరఖాస్తులకు సంబంధించి వేజ్ జనరేషన్ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు, గ్రామాల్లో అందుబాటులో ఉన్న ఉపాధికి అనుగు ణంగా పనులు కల్పించాలని సూచించారు. భవనాల నిర్మాణాలు సకాలంలో పూర్తయ్యేలా సర్పంచులు, కాంట్రాక్టర్లు, అధికారులు సమ న్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. సమ న్వయంలో పిస్తే పనులు ఆలస్యం కావడంతో పాటు బిల్లుల చెల్లింపుల్లోనూ ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు. అక్టోబర్ 2న నిర్వ హించే గ్రామసభల్లో అవసర మైన తీర్మానాలు పూర్తిచేసిన అనంతరం వివిధ అభివృ ద్ధి పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపు ప్రక్రియను వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటా మని తెలిపారు. నిర్దేశిత గడువులోగా పనులు పూర్తయ్యేలా అధికారులు నిరంతరం పర్యవే క్షించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ రాథోడ్ రవీందర్, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, పంచాయతీ రాజ్, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈలు శివరాం, తనాజీ, ఇంజినీరింగ్ అధికారులు, వివిధ మండలాల సర్పంచులు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదంలో నష్టపోయిన భూములకు పరిహారం అందించిన ఎమ్మెల్యే బొజ్జు పటేల్



**ఖానాపూర్( పెంబి) సెప్టెంబర్ 26 ఖానాపూర్ నియోజకవర్గం లోని గిరిజన** పెంబి మండల కేంద్రంలోని విద్యుత్ షాక్ కారణం గా మొక్కజొన్న పంట నష్టపోయిన రైతులకు పరిహారం చెక్కులను ఖానాపూర్ శాసనసభ్యులు శనివారం తహసిల్ కార్యాలయంలో అందజేశారు గోస్కుల శ్రీను,1లక్ష 8వేలు గోస్కుల తిరుమల,1లక్ష 44వేలు కోప్పుల జ్యోతి,1లక్ష 44వేలు ఎలిగేటి అనిల్ కుమార్, 2లక్షల 16వేలు ఒడ్నాల ఉమ -- 1లక్ష 44వేలు ప్రభుత్వం అందిస్తున్న నష్టపరిహారం చెక్కులను అందజేస్తూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతు పక్షపాతి తో పాటు బడుగు బలహీన వర్గాలకు అన్ని రకాల పథకాలను అందజేస్తుందని ఖానాపూర్ ఎమ్మెల్యే, నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు అండగాప్రభుత్వం నిలుస్తోందని అన్నారు. పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించడం ప్రభుత్వ బాధ్యతగా తీసుకు రైతులు, పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం డిజిటల్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లేపల్లి సత్యనా రాయణ స్వామి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిసె రమేష్ తదితరులు పాల్గొన్నారు

## మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన మండలాధికారులు



**సోనాల, సెప్టెంబర్ 26 ( ప్రజాజ్యోతి ):** సోనాల మండల పరిధిలోని మహాదు గూడ ప్రభుత్వ పాఠశాలలో శనివారం ఎంపీడీఓ రత్నాకర్ రావు మధ్యాహ్న భోజన పథకాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న భోజన నాణ్యతను, వంట గది శుభ్రతను ఆయన పరిశీలించారు. అనంతరం ఎంపీడీఓ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం నాణ్యతగా ఉందో లేదో విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభు త్వం విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహారం దృష్ట్యా పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అందిస్తోందని తెలిపారు. భోజన తయారీలో ఎలాంటి నిర్లక్ష్యం వహించవద్దని, వంట చేసే ఏజెన్సీ నిర్వాహకులు, పాఠశాల ఉపాధ్యాయులు రోజూ నాణ్యమైన భోజనం మాత్రమే విద్యార్థులకు అందేలా చూడాలని ఆదేశించారు మెనూ ప్రకారం ప్రతిరోజూ శుభ్రమైన, పోషక విలువలు ఉన్న ఆహారాన్ని విద్యార్థులకు వడ్డించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది మరియు మధ్యాహ్న భోజన నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఐకమత్యంతో ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయం

## ఎస్సై ఇమ్రాన్ ఖాన్

## పోలీస్ సిబ్బందిని ఘనంగా సన్మానించిన కుమారి గ్రామస్తులు





**నేరడిగొండ, సెప్టెంబర్ 26 (ప్రజాజ్యోతి):**మండలంలోని కుమారి గ్రామంలో కొలువుదీరిన శ్రీ గురుదేవ సేవాశ్రమంలో గణేష్ నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా గణేష్ నిమజ్జన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్సై ఇమ్రాన్ ఖాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ అగ్గిమల్ల గోదావరి లస్మన్న ఉప సర్పంచ్ ఆడేపు రవి, మాజీ సర్పంచ్ వి. రాజు యాదవ్,ప్యాక్స్ చైర్మన్ మందుల రమేష్‌లతో కలిసి ఎస్సై ఇమ్రాన్ ఖాన్ ఆశ్రమాన్ని సందర్శించారు. ఆశ్రమ సభ్యులు, గ్రామ యువకులు ఎస్సై ఇమ్రాన్ ఖాన్‌తో పాటు ఏఎస్సై భోజన్న, కానిస్టే బుళ్లు రాథోడ్ సురేష్, డి. శశింధర్, సురేష్, సాయిలను పూలమాల లు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఎస్సై ఇమ్రా న్ ఖాన్ మాట్లాడుతూ.. గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలతో పాటు నిమజ్జన కార్యక్రమాన్ని యువకులు ఐకమత్యంతో, శాంతి యుత వాతావరణంలో నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం ఆశ్రమంలోని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్రను ప్రారంభించారు. నిమజ్జన కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ సభ్యులు, వార్డు సభ్యులు, గ్రామ యువకులు, చిన్నారులు, గ్రామ పెద్దలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణేష్ నిమజ్జన వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.

# ఘనంగా రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ జన్మదిన వేడుకలు.



**దండెపల్లి, సెప్టెంబర్ 26(ప్రజాజ్యోతి)**మండలంలోని మెదరిపేట రాఘవేంద్ర హైస్కూల్‌లో రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్ గుప్తా జన్మదిన వేడుకలను శనివారం పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి కేక్ కట్ చేసి చైర్మన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.చంద్రశేఖర్ గుప్తా విద్యారంగంలో చేస్తున్న సేవలను ఉపాధ్యాయులు, విద్యార్థులు కొనియాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారి ప్రతిభను వెలికితీసేందుకు ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# గోమాతకు గౌరవంగా అంత్యక్రియలు నిర్వహించిన న్యాయవాది నటేశ్వర్

**మంచిర్యాల, 26,సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):**మంచిర్యాల ఏసీసీ సమీ పంలోని క్వారీ రోడ్డుపై గత మూడు రోజులుగా మృతి చెంది ఉన్న గోమాతను గమనించిన న్యాయవాది నటేశ్వర్ మానవత్వంతో స్పం దించారు. రోడ్డుపై గోమాత మృతదేహం ఉండటంతో వాహనదారు లకు ఇబ్బందులు కలగడంతో పాటు ప్రమాదాలకు అవకాశం ఉన్న నేపథ్యంలో, కొంతమంది మిత్రుల సహాయంతో గోమాతను గౌరవం గా అక్కడి నుంచి తరలించారు. అనంతరం మంచిర్యాల క్వారీ రోడ్ వద్ద సంప్రదాయ పద్ధతిలో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాది నటేశ్వర్ మాట్లాడుతూ, మూగజీవులు కూడా మన చుట్టూ ఉన్న జీవులేనని, వాటి పట్ల ప్రతి ఒక్కరూ దయ, ప్రేమ, బాధ్యతతో వ్యవహరించాలని కోరారు. రోడ్లపై గోమాతలు, కుక్కలు, కోతులు తదితర మూగజీవులు సంచరిస్తుంటాయని, ము ఖ్యంగా రాత్రి వేళల్లో అవి వాహనదారులకు సరిగ్గా కనిపించకపోవ చ్చని తెలిపారు. వాహనదారులు వేగాన్ని తగ్గించి, రోడ్డుపై ఉన్న మూగజీవులను గమనిస్తూ జాగ్రత్తగా వాహనాలు నడపాలని విజ్ఞప్తి చేశారు.ఒక్క క్షణం జాగ్రత్తగా వాహనం నడపడం ద్వారా ఒక మూగ జీవి ప్రాణాన్ని కాపాడటంతో పాటు మన ప్రాణాలను కూడా ప్రమా దాల నుంచి రక్షించుకోవచ్చని అన్నారు. గోమాతతో పాటు అన్ని మూగజీవులను రక్షించడం మనందరి బాధ్యతని, వాటి పట్ల ప్రేమ, దయ చూపిస్తూ రోడ్డు భద్రతా నియమాలను పాటించి మానవత్వాన్ని చాటాలని ప్రజలకు పిలుపునిచ్చారు.“మూగజీవులను కాపాడుదాం.. మానవత్వాన్ని చాటుదాం” అని న్యాయవాది నటేశ్వర్ అన్నారు.

# భక్తిప్రపత్తులతో శ్రీ స్వామివారి దర్శనం

-- గూడెం గుట్ట శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయంలో భాద్రపద పౌర్ణమి వేడుకలు

-- 113 జంటల సత్యనారాయణ స్వామి వ్రతాలు



**దండేపల్లి సెప్టెంబర్ 26(ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం గూడెం గుట్టలో వెలసిన శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయంలో భాద్రపద పౌర్ణమిని పురస్కరించుకుని శనివారం భక్తులు విశేష సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించు కున్నారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం భక్తిమయంగా మారింది. ఈ సందర్భంగా దాదాపు 113 జంటలు శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు జరుపుకు న్నారు. భక్తుల దర్శనార్థం ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా క్యూలైన్లు, మంచినీటి సదుపాయం, వాహనాల నియంత్రణ, లడ్డు, పులిహోర ప్రసాద విక్రయ కేంద్రాలను సమర్థవంతంగా ఏర్పాటు చేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి (ఈవో) సంకటాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా భక్తులకు దేవస్థానం తరపున ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అర్చకులు, దేవాలయ సిబ్బంది విధుల్లో పాల్గొని భక్తులకు సేవలందించారు

# రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు..



**తాండూరు సెప్టెంబర్ 26 ప్రజాజ్యోతి** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను శనివారం మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రం రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు నాయకులు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఆమె ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం తాండూర్ మండల అధ్యక్షుడు తాండూరి నరేష్, ఉపాధ్యక్షుడు చంద్రగిరి విగ్నేష్, బెల్లంపల్లి నియోజకవర్గ అధ్యక్షుడు పెండ్యాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చంద్రగిరి సాంబయ్య, సంఘ సభ్యులు తాండూరి మల్లేష్, లచ్చయ్య, సతీష్ బకయ్య, సీపీఎం నాయకులు దాగాం రాజారాం పాల్గొన్నారు.

# వినూత్న విద్యా విధానాల అధ్యయనానికి స్లేట్ స్కూల్స్ సందర్శన నిజామాబాద్ జిల్లా కరస్పాండెంట్ల పర్యటన






**జన్నారం,సెప్టెంబర్26(ప్రజాజ్యోతి)** వినూత్న విద్యా విధానాలను అధ్యయనం చేసేందుకు నిజామాబాద్ జిల్లా పాఠశాలల కరస్పాండెంట్లు జన్నారం మండల కేంద్రంలోని స్లేట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌ను శనివారం సందర్శించారు. భీమ్ గల్, సిరికొండ ప్రాంతాలకు చెందిన కరస్పాండెంట్లు ప్రసాద్, హరీష్ లు స్లేట్ హైస్కూల్, స్లేట్ ఎక్సలెన్స్ పాఠశాలలను సందర్శించి బోధనా విధానాలను తెలుసుకున్నారు. ఏప్రిల్ 2025లో భైంసాలోని వేదం గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో స్లేట్ చైర్మన్ డాక్టర్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి నిర్వహించిన సదస్సులో పాల్గొన్న తర్వాత వారికి స్లేట్ విధానాలపై ఆసక్తి కలిగి ఈ పర్యటన చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్స్ ప్రియా శివ, షిరీన్ ఖాన్‌లతో మాట్లాడి, చైర్మన్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డితో విద్యా విధానాలపై చర్చించారు. డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ... పిల్లల ఆలోచనా సామర్థ్యాన్ని పెంచేందుకు ట్రేస్ విధానంలో విద్యార్థులకు అవసరమైన దశల్లో సహాయం, సాధన అందించి ఉన్నత స్థాయి ఆలోచనకు ఆత్మవిశ్వాసం కల్పిస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థి రోజువారీ తరగతిలోనే ఆంగ్లంలో ధైర్యంగా మాట్లాడేలా అవకాశాలు కల్పించడమే లక్ష్యమని చెప్పారు. పాఠశాల లక్ష్యాలను తరగతి గది ఆచరణలుగా మార్చేందుకు నిర్వహిస్తున్న ఐదు రోజుల నాయకత్వ శిక్షణ 'ఎన్విజన్' గురించి వివరించారు. అనంతరం కరస్పాండెంట్లు ప్రసాద్, హరీష్‌లు మాట్లాడుతూ... అటవీ ప్రాంతమైన జన్నారంలో ఇలాంటి విద్యా దృక్పథంతో పనిచేస్తున్న పాఠశాలలు ఉండటం ఇక్కడి ప్రజల అదృష్టమని, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి నాయకత్వం తమకు స్ఫూర్తినిచ్చిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో తమ పాఠశాలలను సందర్శించి మార్గనిర్దేశం చేయాలని కోరారు.

# సింగరేణి కార్పొరేట్ మెడికల్ బోర్డు ఫలితాలు విడుదల



**120 మంది ఉద్యోగులకు వైద్య పరీక్షలు**

**38 మంది అదే ఉద్యోగానికి ఫిట్.. 50 మంది గైర్హాజరు**

**మంచిర్యాల, 26 సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ నెల 26న నిర్వహించిన కార్పొరేట్ మెడికల్ బోర్డు ఫలితాలను విడుదల చేశారు. మొత్తం ఐదు పేజీల్లో 120 మంది ఉద్యోగుల వైద్య పరీక్షల ఫలితాలను ప్రకటించారు. వీరిలో 38 మంది ఉద్యోగులు తమ ప్రస్తుత ఉద్యోగాల్లోనే విధులు నిర్వహించేందుకు ఫిట్‌గా నిర్ధారించబడ్డారు. 11 మంది ఉద్యోగులు అండర్‌గ్రౌండ్ విధులకు అనర్హులుగా, సర్ఫేస్‌లో జనరల్ అసిస్టెంట్‌గా పనిచేయడానికి ఫిట్‌గా నిర్ధారించారు. అదేవిధంగా 7 మంది ఉద్యోగులను హయ్యర్ సెంటర్‌కు రిఫర్ చేశారు. 15 మంది ఉద్యోగులను ఇన్వ్యాలిడేట్ చేశారు. మరో 50 మంది ఉద్యోగులు మెడికల్ బోర్డుకు హాజరు కాలేదు. కార్పొరేట్ మెడికల్ బోర్డు సూచనల ప్రకారం ఇన్వ్యాలిడేట్ అయిన ఉద్యోగులను విధుల్లోకి అనుమతించరాదు. అదే ఉద్యోగానికి ఫిట్‌గా నిర్ధారించిన ఉద్యోగులు విధులకు హాజరు కావచ్చు. అండర్‌గ్రౌండ్ విధులకు అనర్హులై సర్ఫేస్ విధులకు ఫిట్‌గా నిర్ధారించిన ఉద్యోగులను సంబంధిత కార్యాలయ ఉత్తర్వులు అందే వరకు సిక్ రోల్స్‌లో ఉంచాలని సూచించారు. హయ్యర్ సెంటర్‌కు రిఫర్ అయిన ఉద్యోగులు సంబంధిత ఏరియా ఆసుపత్రులను సంప్రదించి తదుపరి వైద్య ప్రక్రియ పూర్తి చేసుకోవాలని, వైద్య నివేదికలను 10 రోజుల్లో సంబంధిత గని లేదా విభాగంలో స్వీయ ధ్రువీకరణతో సమర్పించాలని సూచించారు. నివేదికలు సమర్పించిన అనంతరం తదుపరి కార్పొరేట్ మెడికల్ బోర్డు ఉత్తర్వులు వచ్చే వరకు విధులకు అనుమతిస్తారని చీఫ్ మెడికల్ ఆఫీసర్ తెలిపారు. మొత్తం ఫలితాలు: ఫిట్ ఫర్ సేమ్ జాబ్ 38 మంది, అండర్‌గ్రౌండ్‌కు అనర్హులు--సర్ఫేస్ విధులకు ఫిట్ 11 మంది, హయ్యర్ సెంటర్‌కు రిఫర్ 7 మంది, ఇన్వ్యాలిడేట్ 15 మంది, గైర్హాజరు 50 మంది. మొత్తం 120 మంది.

## మంత్రి వాకిటి శ్రీహరికి ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఘన స్వాగతం



**మంచిర్యాల, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక, పాడిపరిశ్రమాభివృద్ధి, మత్స్య, క్రీడా మరియు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మంచిర్యాల జిల్లా పర్యటనలో భాగంగా శనివారం మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నివాసానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మంత్రిని శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు చిట్ల సత్యనారాయణ, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్, మంచిర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, మంచిర్యాల జిల్లా ఓబీసీ చైర్మన్ వొడ్డే రాజమౌళి, కార్పొరేటర్లు మాద్దంశెట్టి సత్యనారాయణ, హరికృష్ణ, చింతపండు శ్రీనివాస్, తాళ్ల సంపత్ రెడ్డి, కాకుల వరలక్ష్మీ-యువరాజ్, మంచి ర్యాల పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జలీల్, నాయకులు ఆది సంజీవ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘణంగా మాజీ ప్రధాని స్వర్గీయ డా. మన్మోహన్ సింగ్ జయంతి

**పాల్గొన్న డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్, ఏఎంసి చైర్మ న్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి**



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 26, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా. నరే ష్ జాదవ్ ఆధ్వర్యంలో భార త మాజీ ప్రధానమంత్రి, స్వర్గీయ డా. మన్మోహన్ సింగ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి కాంగ్రెస్ శ్రేణులతో కలిసి డా. మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, డా. మన్మోహన్ సింగ్ భారతదేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయ డంలో కీలక పాత్ర పోషించిన గొప్ప ఆర్థికవేత్త, దార్శనిక నాయకులు అని కొనియాడారు. దేశ ఆర్థికాభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మ రణీయమని అన్నారు. 199 1లో ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సమయంలో దేశం ఎదుర్కొన్న ఆర్థిక సవాళ్లను అధిగమించేందుకు ఆయన చేపట్టిన ఆర్థిక సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థలో కీలక మార్పుల కు దోహదపడ్డాయని పేర్కొన్నారు. వారి నిరాడంబరత, నిజాయితీ, మేధోపరమైన నిబద్ధత, దేశం పట్ల ఆయన కున్న అంకితభావం నేటి త రానికి ఆదర్శంగా నిలుస్తా యని డా. నరేష్ జాదవ్ తె లిపారు. దేశ ప్రయోజ నాలే ప్రథమంగా భావించిన మ హనీయుడిగా ఆయనను దేశ ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుంచుకుం టారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి, జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు అంబకంటి అశోక్, జిల్లా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ బండి దేవదాస్ చారి, డిసిసి ఆఫీస్ ఇంచార్జ్ గౌలి సంజీవ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ ఆర్గనైజేషన్ ఇన్చార్జ్ బెజ్జంకి అనిల్ కుమార్, ఆదిలాబాద్ కాంగ్రెస్ సెక్రెట రీలు ఇమ్రాన్ బేగ్, సిరాజుద్దీన్, ఆదిలాబాద్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ నహీద్, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ సామా రూపేష్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పా ల్గొన్నారు.

# ఐసీజేఎస్, సీఐఎస్ వినియోగంపై సమీక్ష

**మంచిర్యాల,26, సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా కోర్టులో ఇంటర్ఆపరబుల్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్ (ఐసీజేఎస్), కోర్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (సీఐఎస్) వినియోగంపై శనివారం సమీక్షా సమావేశంను నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ.వీరయ్య, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, డీసీపీ ఏ.భాస్కర్ సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఈ-ఎఫ్ఐఆర్, ఈ-చార్జిషీట్, ఈ-సమ్మన్స్, సీసీటీఎన్ఎస్‌లో సమాచార నవీకరణ, కేసుల పురోగతి, చార్జిషీట్ల దాఖలు, పోలీస్--న్యాయస్థానాల సమన్వయం తదితర అంశాలను సమీక్షించారు. సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారం చూపేలా కార్యాచరణ చేపట్టాలని సూచించారు. చార్జిషీట్ల దాఖలులో చివరి దశలో ఒత్తిడి లేకుండా కేసుల పురోగతిని ముందుగానే సమీక్షించి నిర్ణీత గడువులో చార్జిషీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు. పెండింగ్ కేసులను వారానికోసారి సమీక్షించి అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని సూచించారు.పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది, లైజన్ అధికారులు, కోర్టు డ్యూటీ అధికారులు, ఐటీ విభాగాలు సమన్వయంతో పనిచేస్తే దర్యాప్తు,



చార్జిషీట్ల దాఖలు, న్యాయ ప్రక్రియ మరింత సమర్థవంతంగా సాగుతుందని సీపీ అ న్నారు. ఈ సమావేశంలో మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాష్, బెల్లంపల్లి ఏసీపీ వి.కిరణ్ కుమార్, జైపూర్ ఏసీపీ ఏ.వెంకటేశ్వర్లు, సహాయ సెషన్స్ న్యాయమూర్తులు, ప్రథమ శ్రేణి న్యాయమూర్తులు, కోర్టు సిబ్బంది, పోలీస్ అధికారులు, సీఐలు, ఎస్ఐలు, లైజన్ అధికారులు, కోర్టు డ్యూటీ అధికారులు, ఐటీ కోర్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

# భూముల రీ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి





**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల, 26,సెప్టెంబర్ (ప్రజా జ్యోతి):** భూ సమస్యల పరిష్కారం, గ్రామ నక్షాల నిర్ధారణను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. శనివారం నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో రెవెన్యూ, సర్వే శాఖల అధికారులు, మండల తహసీల్దార్లతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వే ప్రక్రియను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో, పకడ్బందీగా నిర్వహించి భవిష్యత్తులో భూ వివాదాలకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో ఇప్పటివరకు కడస్త్రల్, నాన్ కడస్త్రల్ కలిపి 12 గ్రామాల్లో రీ సర్వే ప్రారంభించగా, మొత్తం 30,687 ఎకరాలకు గాను 8,376 ఎకరాల్లో రీ సర్వే పూర్తయిందని తెలిపారు. నిర్దేశిత నిబంధనల ప్రకారం దశలవారీగా ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.గ్రామ సరిహద్దులు, ఆవాస ప్రాంతాలు, అటవీ, రహదారులు, కాలువలు, నీటి వనరులు తదితర ప్రభుత్వ భూముల సరిహద్దులను నిర్ధారించడంతో పాటు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి భూముల విస్తీర్ణాలు, సరిహద్దులు, హక్కులు, రికార్డులను ఖచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. ఫీల్డ్ రిజిస్టర్ల పూర్తి, భూమి పార్సిళ్ల డిజిటలైజేషన్, ఎల్‌పీఎం నంబర్ల కేటాయింపు, పాత రికార్డులను కొత్త రికార్డులతో అనుసంధానం వంటి ప్రక్రియలను నిబంధనల మేరకు చేపట్టాలని తెలిపారు.రీ సర్వేకు సంబంధించి అభ్యంతరాలు, అప్పీళ్లను నిర్ణీత గడువులో పరిష్కరించి తుది ల్యాండ్ రిజిస్టర్, గ్రామ మ్యాప్, ఆవాస మ్యాప్, ట్రావర్స్ మ్యాప్ తదితర రికార్డులను సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. రీ సర్వే ప్రక్రియపై పూర్తి నివేదికను సమర్పించాలని ఆదేశించారు.రీ సర్వేకు సంబంధించి దినపత్రికల్లో వచ్చే ప్రతికూల వార్తలపై ఆయా మండలాల తహసీల్దార్లు వెంటనే రిజాయిండర్లు సమర్పించాలని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా రెవెన్యూ అధికారి మోతీరామ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ విలాయత్ అలీ, సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏ.డీ. శ్రీనివాస్, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వెట్టి చాకిరీ, పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా వీరనారి ఐలమ్మపోరాటం

**మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని**

**హుజురాబాద్ :** తెలంగాణ మహిళా స్ఫూర్తిదాయిని, పేదల హక్కుల కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని, జయంతి ఉత్సవ కమిటీ రాష్ట్ర కన్వీనర్ నిమ్మటూరి సాయికృష్ణ అన్నారు. హుజురాబాద్ పట్టణంలోని ఏరియా హాస్పిటల్ వద్దగల ఐలమ్మ విగ్రహం వద్ద శనివారం వీరనారి చిట్యాల ఐలమ్మ 131వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడంతో పాటు కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చాకలి ఐలమ్మ తెలంగాణలో సామాజిక అసమానతలు, పెత్తందారీ దోపిడీ, వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన వీరనారి అని కొనియాడారు. భూమి, కూలి, ఆత్మగౌరవం కోసం అణగారిన వర్గాల ప్రజలను చైతన్యపరిచిన ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి కూడా ఆదర్శమన్నారు. అప్పటి సామాజిక పరిస్థితుల్లో మహిళగా అనేక అడ్డంకులను ఎదుర్కొంటూనే అన్యాయానికి తలొగ్గకుండా పోరాటం చేయడం ఆమె ధైర్యసాహసాలకు నిదర్శనమన్నారు. ప్రజలపై పెత్తందారుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా

## వజ్జర్ లో ముమ్మరంగా 'చేయూత' పెన్షన్ల సర్వే



**సోనాల, సెప్టెంబర్ 26 ( ప్రజాజ్యోతి ):** ఏజెన్సీ గ్రామీణ ప్రాంతాల్లో అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించే లక్ష్యంతో వజ్జర్ గ్రామంలో 'చేయూత' పెన్షన్ల సర్వే ప్రక్రియ వేగవంతంగా సాగుతోంది. శనివారం మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి రత్నాకర్ రావు సిబ్బందితో కలిసి గ్రామంలో సర్వే నిర్వహించారు. అధికారుల ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ సిబ్బంది, వార్డు సభ్యులు, స్థానిక ఆశా కార్యకర్తలు మరియు అంగన్‌వాడీ టీచర్లు ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను, అలాగే ప్రస్తుతం పెన్షన్ పొందుతున్న లబ్ధిదారుల సమాచారాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ చేయూత పెన్షన్ అందించేలా పారదర్శకంగా ఈ సర్వే చేపడుతున్నామని పేర్కొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ ఫ్రంటల్ ఆర్గనైజేషన్స్ కోఆర్డి నేటర్‌గా డేరా కృష్ణారెడ్డి

**ఏఐసీసీ, టీపీసీసీ సూచనల మేరకు నియామకం**

**ఆదిలాబాద్ డీసీసీ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్**



**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 26,(ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల (ఫ్రంటల్ ఆర్గనైజేషన్) కో ఆ ర్డినేటర్‌గా ఇచ్చోడ మండలం బోరిగామ గ్రామానికి చెందిన డేరా కృష్ణారెడ్డి ని నియమించినట్లు ఆదిలా బాద్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా. నరేష్ జాదవ్ తెలి పారు.ఏఐసీసీ, టీపీసీసీ సూచనల మేరకు ఈ నియా మకాన్ని చేపట్టినట్లు ఆయ న పేర్కొన్నారు. జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ అనుబంధ వి భాగాలను సమన్వయం చేస్తూ, వాటి కార్యకలాపాల ను మరింత చురుకుగా నిర్వహించేందుకు డేరా కృష్ణా రెడ్డి కి ఈ బాధ్యతలను అప్పగించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా డా. నరేష్ జా దవ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలను క్షేత్ర స్థాయిలో మరింత విస్తృతం గా నిర్వహించాలని సూచించారు. పార్టీ విధానాలు, ప్ర జా సమస్యలు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, జిల్లాలో కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా మరింత బ లోపేతం చేసేందుకు కృషి చేయాలని కోరారు.డేరా కృష్ణా రెడ్డి తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవం తంగా నిర్వహిస్తూ, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకత్వం తో సమన్వయం చేసుకుని అనుబంధ విభాగాలను బలోపేతం చేసేందుకు కృషి చేస్తారని డా. నరేష్ జాదవ్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా డేరా కృష్ణారెడ్డి కి జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తె లిపారు.

# తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జర్నలిస్టులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి

**టీయూడబ్ల్యుజే (ఐజేయు) జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రహమాన్,ఎస్ సంపత్ కుమార్**

**సెప్టెంబర్26,సిర్పూర్-టి కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజక వర్గంలోని కౌటాల మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టియుడబ్ల్యూ జే- ఐజేయు)జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్, ప్రధాన కార్యదర్శి ఎస్.సంపత్ కుమార్ సిర్పూర్(టి) నియోజకవర్గ పర్యటన లో భాగంగా కౌటాల మండలంలో జర్నలిస్టులతో కలిసి జర్నలిస్టులకు ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం (టీయూడబ్ల్యూజే-ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సంపత్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం కౌటాల మండల కేంద్రంలో టీయూడ బ్ల్యూజే జిల్లా 3వ మహాసభల పోస్టర్లు ఆవిష్కరించారు. అనంతరం (టియు డబ్ల్యూజే- ఐజేయు) జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రెహమాన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సంపత్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని గుర్తు చేశారు. ప్రభుత్వాలు మారిన జర్నలిస్టుల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల న్యాయమైన ఇండ్ల స్థలాల, ఇండ్లు దీర్ఘకాలిక సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో ఉద్యమాలు నిర్వహించాల్సి



వస్తుందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం జర్నలిస్టులు ఐక్యంగా ఉండి పోరాడేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అక్టోబర్ 7 తేదీ బుధవారం నాడు జిల్లా కేంద్రంలోని అసిఫాబాద్ లోని ఏ రోజు గార్డెన్ ఫంక్షన్ హాల్లో జిల్లా మహాసభ నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. జర్నలిస్టులు హక్కుల సాధన , హక్కుల పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న జర్నలిస్టుల జిల్లా మహాసభలకు జిల్లాలోని జర్నలిస్టులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్, టి యు డబ్ల్యూ జే జిల్లా ఉపాధ్యక్షుడు నవీన్ గౌడ్, జిల్లా నాయకులు రాధాకృష్ణ చారి, అమూల్ గౌడ్, జర్నలిస్టులు కే నరేష్, ఎంఎల్ మారయ్య, చకినాల సురేష్, కే రవీందర్, బొద్దున శ్రీనివాస్, నాగభూషణం, వినోద్, రాధా శ్యామ్, ప్రేమ్ సాగర్, తిరుపతి, విలాస్ తదితరులు పాల్గొన్నారు.

## వర్కింగ్ జర్నలిస్టులకు రెండు రోజుల శిక్షణా తరగతులు

**అక్టోబర్ 5లోపు పేర్లు నమో దు చేసుకోవాలి**

**డీపీఆర్వో విష్ణువర్ధన్**

**ఆదిలాబాద్ బ్యూరో, సెప్టెంబర్ 26,(ప్రజాజ్యోతి)** జిల్లాలోని వర్కింగ్ జర్నలి స్టులకు తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యం లో అక్టోబర్ 8, 9 తేదీల్లో రెండు రోజుల శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు జిల్లా పౌరసంబంధాల అధికారి విష్ణువర్ధన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ మీడియా అకా డమీ సెక్రెటరీ నాగుల్లపల్లి వెంకటేశ్వరరావు సూచనల మేరకు ఈ శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పత్రికా ప్రకటనల తయారీ, సమర్థవంతమైన ప్రజెంటేషన్ నైపు ణ్యాలు, ఆధునిక పాత్రికేయ విధానాలు, వృత్తిపరమైన నైపుణ్యాలు తదితర అంశాలపై జర్న లిస్టులకు శిక్షణ అందించను న్నట్లు తెలి పారు.శిక్షణలో పాల్గొనదలచిన జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులు అక్టోబ ర్ 5, 2026లోపు జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యా లయంలో తమ పేర్లను న మోదు చేసుకోవాలని డీపీ ఆర్వో సూచించారు. శిక్షణ కు గరిష్టంగా 75 మంది జ ర్నలిస్టులకు మాత్ర మే అవకాశం ఉంటుందని తెలిపా రు. నమోదు ప్రక్రియ పూర్త యిన అనంతరం ఎంపికైన జర్నలిస్టుల తుది జాబితా ను అక్టోబర్ 6వ తేదీ సా యంత్రంలోపు తెలంగాణ మీడియా అకాడ మీ, హైద రాబాద్‌కు పంపనున్నట్లు వె ల్లడించారు.జిల్లాలోని వ ర్కింగ్ జర్నలిస్టులు ఈ శిక్ష ణా అవకాశాన్ని సద్వినియో గం చేసు కుని, ఆధునిక పా త్రికేయ రంగంలో అవసర మైన నైపుణ్యాలను పెంపొం దించుకోవాలని డీపీ ఆర్వో కోరారు.

# సెప్టెంబర్ 26 కేవలం ఒక తేదీ కాదు.. కోయలాంచల్ గుండెల్లో చెరిగిపోని విషాద జ్ఞాపకం

**64 మంది బొగ్గు కార్మికుల జలసమాధి.. నేటికీ చెరిగిపోని విషాద జ్ఞాపకం**

**గనికార్మికుల భద్రతపై మరోసారి అప్రమత్తం కావాల్సిన సమయం**

**మంచిర్యాల, సెప్టెంబర్ 26 (ప్రజా జ్యోతి):** సెప్టెంబర్ 26.. ధన్‌బాద్ కోయలాంచల్ బొగ్గు గనుల చరిత్రలో ఒక విషాదకరమైన అధ్యాయాన్ని గుర్తుచేసే రోజు. 1995 సెప్టెంబర్ 26 రాత్రి కురిసిన కుండపోత వర్షం మరుసటి రోజు గజ్లీటాండ్ బొగ్గు గనిలో పెను విషాదానికి దారితీసింది. భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్ (బీసీసీఎల్)కు చెందిన గజ్లీటాండ్ భూగర్భ గనిలోకి భారీగా వరదనీరు ప్రవేశించడంతో 64 మంది బొగ్గు కార్మికులు జలసమాధి అయ్యారు. ఈ ఘటన భారత బొగ్గు పరిశ్రమ చరిత్రలోనే అత్యంత విషాదకరమైన గని ప్రమాదాల్లో ఒకటిగా నిలిచిపోయింది. 1995 సెప్టెంబర్ 26 రాత్రి ధన్‌బాద్ ప్రాంతంలో భారీ వర్షం కురిసింది. అందుబాటులో ఉన్న రికార్డుల ప్రకారం సుమారు 330 మిల్లీమీటర్లకు పైగా వర్షపాతం నమోదైంది. దీంతో కత్రీ నది ఉధృతంగా ప్రవహించింది. వరదనీటి ఉద్ధృతికి గని ప్రాంతంలోని రక్షణ కట్టలు, తటాకాలపై తీవ్ర ఒత్తిడి ఏర్పడి భారీగా నీరు గజ్లీటాండ్ భూగర్భ గనిలోకి ప్రవేశించింది. ఆ సమయంలో గని భూగర్భ ప్రాంతంలో కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. ఒక్కసారిగా వరదనీరు గనిలోకి దూసుకురావడంతో కార్మికులకు బయటకు వచ్చే అవకాశం లేకుండా పోయింది. నీటి ప్రవాహం అంతకంతకూ పెరగడంతో 64 మంది కార్మికులు గని లోపలే చిక్కుకుని ప్రాణాలు కోల్పోయారు. పరిసర ప్రాంతాల్లోని ఇతర గనుల్లో జరిగిన ప్రాణనష్టాన్ని కలుపుకుంటే మొత్తం మృతుల సంఖ్యపై వివిధ రికార్డుల్లో భిన్న వివరాలు నమోదయ్యాయి. విచారణకు కోర్ట్ ఆఫ్ ఎంక్వైరీప్రమాద తీవ్రతను దృష్టిలో పెట్టుకుని అప్పటి ప్రభుత్వం ఘటనపై సమగ్ర విచారణకు చర్యలు చేపట్టింది. ప్రమాదానికి దారితీసిన పరిస్థితులు, గనిలోకి భారీగా నీరు ప్రవేశించడానికి కారణాలు, అప్పటి భద్రతా చర్యలు తదితర అంశాలను పరిశీలించేందుకు కోర్ట్ ఆఫ్ ఎంక్వైరీని ఏర్పాటు చేశారు. ఘటనపై కేంద్ర ప్రభుత్వ పార్లమెంటరీ రికార్డుల్లోనూ ప్రస్తావనలు ఉన్నాయి. అయితే ప్రమాదం జరిగి దశాబ్దాలు గడిచినా.. ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై చర్చ కొనసాగుతూనే ఉంది. గని ప్రమాదం అనేది కేవలం ఒక గణాంకం కాదు. దాని వెనుక కుటుంబాన్ని కోల్పోయిన భార్య, తండ్రిని కోల్పోయిన పిల్లలు, ఆధారాన్ని కోల్పోయిన కుటుంబ సభ్యుల జీవితాలు ఉంటాయి. 64 మంది కార్మికుల మృతితో ఎన్నో కుటుంబాలు తమ ఆప్తులను కోల్పోయాయి. ఏటా అమర కార్మికులకు నివాళులు గజ్లీటాండ్ విషాదం జరిగిన నాటి నుంచి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 26న అమర కార్మికుల స్మారక స్థూపం వద్ద నివాళులర్పించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. కార్మిక సంఘాల నాయకులు, బీసీసీఎల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, కార్మిక కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని అమర కార్మికులను స్మరించుకుంటారు. ఈ స్మారక కార్యక్రమం కేవలం గత విషాదాన్ని గుర్తుచేసుకోవడం మాత్రమే కాదు.. గనుల్లో పనిచేస్తున్న ప్రతి కార్మికుడి ప్రాణం ఎంత విలువైనదో సమాజానికి గుర్తుచేసే సందర్భం కూడా. భూమి లోతుల్లోకి వెళ్లి బొగ్గును వెలికితీస్తూ దేశ ఆర్థికాభివృద్ధికి కీలక సేవలు అందిస్తున్న కార్మికుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వాలు, గని యాజమాన్యాలు, భద్రతా సంస్థలు, కార్మిక సంఘాలపై ఉంది. భద్రతపై మరింత అప్రమత్తత అవసరం గజ్లీటాండ్ విషాదం భారీ



వర్షాలు, వరదలు, నీటి ప్రవాహం వంటి ప్రమాదాల విషయంలో గనుల భద్రతా వ్యవస్థలు ఎంత పటిష్టంగా ఉండాలో స్పష్టం చేసింది. ముఖ్యంగా భూగర్భ గనుల్లోకి నీరు చేరే ప్రమాదాన్ని ముందుగానే గుర్తించే వ్యవస్థలు, సమర్థవంతమైన డ్రైనేజీ, నీటి మట్టాల నిరంతర పర్యవేక్షణ, ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, అత్యవసర తరలింపు ప్రణాళికలను ఎప్పటికప్పుడు సమీక్షించాల్సిన అవసరం ఉంది. ప్రకృతి వైపరీత్యాల సమయంలో గనుల్లో పనిచేసే కార్మికుల ప్రాణాలను కాపాడేందుకు ముందస్తు ప్రణాళికలు, అత్యవసర స్పందన వ్యవస్థలు, రక్షణ చర్యలు మరింత పటిష్టంగా ఉండాలి. గత అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుని భవిష్యత్తులో ఇలాంటి విషాదాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. సెప్టెంబర్ 26 కేవలం ఒక తేదీ కాదు.. కోయలాంచల్ గుండెల్లో చెరిగిపోని విషాద జ్ఞాపకం. 64 మంది బొగ్గు కార్మికుల త్యాగాన్ని, వారి కుటుంబాల కన్నీళ్లను గుర్తుచేసే రోజు. గనికార్మికుల భద్రతా హక్కును మరోసారి గుర్తుచేసే విషాద దినం.

# ఆసిఫాబాద్ జిల్లా పర్యటనలో భాగంగా కాగజ్నగర్ వచ్చిన ప్రభుత్వం నియమించిన ఉద్యమకారుల కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్

**ఉద్యమ కారులతో కలిసి శాలువాతో సన్మానించిన తెలంగాణ ఉద్యమ కారుల సమితి వ్యవస్థాపకులు,రాష్ట్ర అధ్యక్షులు తోడేటి శంకర్ గౌడ్**

**తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమ కారులకు గుర్తింపు అందజేసి:**

**ఉద్యమకారులకు ముఖ్యమంత్రి ఇచ్చిన్ హామీలను వెంటనే అమలు చేయాలని వినతి పత్రం సమర్పణ**








**సెప్టెంబర్26,సిర్పూర్-టి కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని సిర్పూర్ కాగజ్నగర్ ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బి. అధిత నివాసగృహంలో ఏర్పాటు చేసిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ఉద్యమకారుల చిట్ చాట్ సమావేశానికి ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి అదిత ఆహ్వానం మేరకు ముఖ్యఅతిథి గా పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుల సమితి వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు తోడేటి శంకర్ గౌడ్ ఉద్యమకారులతో కలిసి ఉద్యమకారుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఉద్యమకారుల కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం సిర్పూర్(టి) నియోజకవర్గ ఉద్యమ కారులతోపాటు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా, పెద్దపెల్లి జిల్లా ఉద్యమ కారులతో కలిసి ఉద్యమకారుల సమస్యలపై ఉద్యమకారుల ప్రభుత్వ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ తో చిట్ చాట్ లో తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల సమితి వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు తోడేటి శంకర్ గౌడ్ తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమ కారులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారులకు డిసెంబర్ లోపు గుర్తింపు కార్డుతో పాటు, ప్రశాంస పత్రం అందజేసి ఆన్లైన్ ప్రాసెస్ వెంటనే ప్రారంభించాలని సూచించారు. అనంతరం ఉద్యమ కారుల సమితి వ్యవస్థాపకులు తోడేటి శంకర్ గౌడ్ మాట్లాడుతూ... ఉద్యమకారుల హక్కులు సమస్యల గురించి చర్చించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ భవిష్యత్తును పణంగా పెట్టి పోరాడిన ఉద్యమకారుల హక్కుల సాధన కోసం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఉద్యమకారులకు ప్రయోజన ఫలాన్ని అందజేయాలని సూచించారు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాలను భవిష్యత్తును పణంగా పెట్టి పోరాడిన ఉద్యమకారులకు ఉద్యమకారుల ఆర్థిక స్వలంబన కోసం ఏర్పాటు చేసిన ఫోరం కమిటీ సమయాన్ని వృధా చేయకుండా ఉద్యమకారులను వెంటనే గుర్తించేదిశగా కార్యాచరణ వేగవంతం చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమ కారులకు 25వేల పెన్షన్, 250 గజాల ఇంటి స్థలం ఇంటి నిర్మాణానికి 15 లక్షలు, రైల్వే పాస్, బస్ పాస్ 20 లక్షల ఇన్సూరెన్స్, 20 లక్షల హెల్త్ కార్డ్, ఉద్యమ కారుల ఇంటికి ఒక ఉద్యోగం, పదివేల కోట్ల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్ సిర్పూర్ (టి) పెద్దపల్లి జిల్లాల ఉద్యమకారులు పాల్గొన్నారు.

## రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

**మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి చాకలి ఐలమ్మ ఒక ప్రతీక:**

**సీపీ అంబర్ కిషోర్ ఝా**

**గోదావరిఖని:** తెలంగాణ వీరవనిత, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,ఐపీఎస్, అధికారులు, సిబ్బందితో కలిసి కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, పెత్తందార్ల దురాగతాలకు, నాటి నిరంకుశ రజాకార్లు, దేశ్‌ముఖ్‌లకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ మొక్కవోని ధైర్యంతో పోరాడిన తీరు అందరికీ ఆదర్శనీయమని అన్నారు. ఆమె సాగించిన పోరాటం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి స్ఫూర్తినిచ్చిందని పేర్కొన్నారు. మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి చాకలి ఐలమ్మ ఒక ప్రతీక అని,ఆమె ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సీపీ అన్నారు. చాకలి ఐలమ్మ త్యాగం, పోరాట స్ఫూర్తి మనందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని సమాజంలోని పేదలు,బలహీన వర్గాలు, బాధితులకు అండగా నిలిచి సేవ చేయాలని, పోలీసులుగా ప్రజలకు భరోసా కల్పించడం, బాధితులకు న్యాయం అందించడం మన బాధ్యత అని అన్నారు. ఈ జయంతి సందర్భంగా ప్రజాసేవకు మరింత అంకితభావంతో పనిచేయాలని,అదే చాకలి ఐలమ్మకు మనం అందించే నిజమైన నివాళి అని సీపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) కె.శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్ర గౌడ్,ఏఓ శ్రీనివాస్,ఆర్ఐలు శేఖర్,సీసీ సందీప్, సీపీఓ సిబ్బంది, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది,ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ ఆశయాలే స్ఫూర్తి తాండూర్‌లో ఘనంగా 131వ జయంతి వేడుకలు

**తాండూర్:** తాండూర్ మండల కేంద్రంలో వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను రజక సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఐబీ చౌరస్తాలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ తన ధైర్యసాహసాలతో అన్యాయానికి, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి ప్రజలకు స్ఫూర్తిగా నిలిచారని అన్నారు. ఆమె పోరాట స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రజకుల హక్కులు, సంక్షేమం కోసం సంఘటితంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం తాండూర్ అధ్యక్షులు తాండూర్ నరేష్, ఉపాధ్యక్షులు చంద్రగిరి విఘ్నేష్, బెల్లంపల్లి నియోజకవర్గ రజక సంఘం అధ్యక్షులు పెండ్యాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చంద్రగిరి సాంబయ్య, తాడూర్ మల్లేష్, లచ్చయ్య, సతీష్, బకయ్య, దాగం రాజారాం తదితరులు పాల్గొన్నారు

## సోమవారం కరీంనగర్‌లో 'శాతవాహన గ్రామీణ సంత' వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**పోస్టర్ ను ఆవిష్కరించిన మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్**

**కరీంనగర్** పర్యావరణ పరిరక్షణ, వ్యాధుల నివారణ, ఆరోగ్య సంరక్షణ ధ్యేయంగా ఈనెల 28న కరీంనగర్లో గ్రామ భారతి ఆధ్వర్యంలో నిర్వహించనున్న "శాతవాహన గ్రామీణ సంత" వాల్ పోస్టర్‌ను శనివారం రోజున మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆవిష్కరించారు. విష రహిత ఆహార ఉత్పత్తిదారులు, చేతివృత్తుల వారు , వినియోగదారులకు పరస్పర తోడ్పాటును అందించే ఏకైక లక్ష్యంతో ఈ సంతను నిర్వహిస్తున్నట్టు గ్రామ భారతి బాధ్యులు తెలిపారు. సెప్టెంబర్ 28 సోమవారం ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 7:00 గంటల వరకు కరీంనగర్ కలెక్టరేట్ ఎదురుగా ఉన్న రెవెన్యూ గార్డెన్లో ఈ సంత జరుగుతుందని తెలిపారు. మొత్తం 60 స్టాల్స్‌తో, అంచనాగా 1200 మంది వినియోగదారుల భాగస్వామ్యంతో ఈ సంత జరగనుందన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఇ. వెంకటేశ్వర్లు, ఎ.ఇ. సతీష్‌తో పాటు శాతవాహన గ్రామీణ సంత రాష్ట్ర, జిల్లా కార్యకర్తలు జిన్నా సత్యనారాయణ రెడ్డి, రఘురాం రెడ్డి, నాల్యా మడుగుల శంకరయ్య, గాలిపెల్లి నాగేశ్వరరావు, కూర్మాచలం మునీందర్, గొల్లే తిరుపతి, క్యాస మధు, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెల పెంపకందారుల సంక్షేమానికి సమగ్ర చర్యలు

**కరీంనగర్** జిల్లా గొర్రెలు, మేకల పెంపకందారుల సహకార సంఘం సర్వసభ్య సమావేశం కరీంనగర్‌లో జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కార్పొరేషన్ చైర్మన్లు సరిత తిరుపతి యాదవ్, చరణ్ కౌశిక్ యాదవ్, బొర్ర జ్ఞానేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ గొర్రెల పెంపకందారుల సంక్షేమానికి ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపడుతుందని తెలిపారు. గొర్రెలకు బీమా చేయించుకోవాలని, పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. కులవృత్తిని కాపాడుకుంటూనే ఆధునిక సాంకేతికత, మార్కెటింగ్‌తో గొర్రెల పెంపకాన్ని లాభదాయకమైన వ్యాపారంగా అభివృద్ధి చేయాలని అన్నారు.